ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 08, ఫిబ్రవరి 2023 16 పేజీలు



2లో...

# కన్నుల పండువగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చురల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కల్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి



# రెవెన్యూ నెత్తిన ధరణి భారం

**1/70 సవరణలకు యథేచ్ఛగా తూట్లు**

**ఏజన్సీలో విచ్చలవిడి భూలావాదేవీలు**

**1956 హిందువారసత్వ చట్టానికి పాతర**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త** ధరణి యాప్ తహశీల్దార్లకు గుదిబండగా తయారయింది. వారిచేత తప్పుడు పనులు చేయిస్తున్నది. ఓ పద్ధతీపాడూ లేకుండా.,ఏజన్సీలో నమోదయిన బోగస్ వారసత్వ మార్పిడిలు., సాక్షాత్తూ భారతీయ ఆదివాసీ చట్టాలను వెక్కిరిస్తున్నాయి. ఈ మాడ్యుల్‌లో ఉన్న లొసుగులను సాకుగా చేసుకుని, కొందరు భూస్వాములు రెవెన్యూ అధికారులతో ఆటాడుకున్నారు. ఇప్పటికే అనేక ఏజన్సీ ప్రాంతాల్లోని సాగు భూమి పెద్దఎత్తున ఈ దొడ్డిదారిగుండా, 1/70 సవరణలకు తలదీపంపెట్టిమరీ., చేతులు మారిపోయింది. దర్జాగా డిజిటల్ పాస్‌పుస్తకాలు జారీ



# దమ్ముంటే .. రాజీనామా చెయ్

**పొంగులేటికి సవాల్ విసిరిన మంత్రి పువ్వాడ**

**పార్టీని వీడిన వారు కాలగర్భంలో కలిసిపోయారు**



**వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గం ముఖ్య సీనియర్ కార్యకర్తల సమావేశం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విచ్చేసి మాట్లాడుతూ పార్టీని వీడిన వాళ్ళు తమ గొయ్యి తాము తీసుకున్నట్లే అని అన్నారు. కెసిఆర్ నీడ చెయ్యి వదిలిన వారు కాలగర్భంలో కలిసిపోయారని హెచ్చరించారు. బహిష్కరిస్తే సింపతి నాటకాలు ఆడాలని చూస్తున్నారని అన్నారు. దమ్ముంటే



**కార్యాలయంలోనే నిద్ర మాత్రలు మింగిన ఆర్ఐ సమత**

**అధికార పార్టీ నేత వేధింపులే కారణం అంటూ ఆవేదన**

**అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వాస్పత్రికి తరలింపు**

**ఖమ్మం త్రీటౌన్‌లో కేసు నమోదు**



## దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్

# ఆత్మహత్యాయత్నం

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త** ఖమ్మం దేవాదయ, ధర్మాదాయ శాఖలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సమత ఆత్మహత్యాయత్నం జిల్లాలో కలకలం రేపింది. ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే కందాల అనుచరుడు బెల్లం వేణుగోపాల్ రూరల్ మండలం రెడ్డిపల్లిలోని మారెమ్మ దేవస్థానం పాలకవర్గం విషయమై తనకు ఫోన్ చేసి ఇష్టారీతిన మాట్లాడారంటూ మనస్థాపానికి గురైన సమత తన కార్యాలయంలోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. అంతేకాకుండా తన విధి నిర్వహణలో బెల్లం వేణు ఎంతో వేధిస్తున్నారని, మారెమ్మ గుడి ట్రస్ట్ బోర్డు నోటిఫికేషన్ గురించి తనకు ఎందుకు చెప్పలేదని హుంకరించారని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. రెండు నెలల క్రితమే నోటిఫికేషన్ ఇచ్చామని, ఈ ప్రకటనను నోటీస్ బోర్డులో మండల కార్యాలయంలో, పత్రికలలో కూడా ప్రచురించామని తెలిపినా కూడా సీక్రెట్‌గా అలా ఎలా చేస్తారని ప్రశ్నించటమే కాకుండా బెదిరించినట్లు తెలియజేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సమత ఆత్మహత్యాయత్నంతో ఆ శాఖ ఉద్యోగులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి ప్రధాన

2లో...

# అమెరికాలో మధిర విద్యార్థి మృతి



## గన్ మిస్ ఫైర్‌తో ప్రమాదం

**మధిర, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ః** ఉన్నత విద్యను అభ్యసించేందుకు అమెరికాకు వెళ్ళిన విద్యార్థి ప్రమాదవశాత్తు తుపాకీ మిస్ ఫైర్ కావడంతో ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. మధిరకు చెందిన మహాంకాళి అఖిల్ సాయి (20) 2021 డిసెంబర్‌లో ఎంఎస్ విద్యను అభ్యసించేందుకు ఆమెరికాకు వెళ్ళాడు. సాధారణ మధ్య తరగతి


2లో...

కుటుంబానికి చెందిన ఈ కుటుంబం 5సంవత్సరాల క్రితం జీవనాధారం కోసం హైదరాబాదుకు వెళ్ళారు. అమెరికాలో అలబామాలోని అబర్న్ యూనివర్శిటీలో


16లో..

# ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

# రెవెన్యూ నెత్తిన “ధరణి” భారం

(మొదటి పేజీ తరువాయి..)

అయ్యాయి. రాజమార్గంలో రైతుబంధు పుచ్చుకుంటున్నారు. నిజానికి అధికారులకు ఇది ప్రమాదకరమైన పర్యవసానం. ఉద్యోగాలకు ఎసరు రావడమే కాదు..,మరెన్నో న్యాయపరమైన చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతర రైతులు బతకొద్దా..?అనే ప్రశ్నలూ సహజంగా వస్తాయి. నిజమే వారినీ మానవీయకోణంలో చూడాల్సి ఉంటుంది. కానీ.,అప్పటికే అన్నిరకాలుగా శ్రీమంతులై.,సంతృప్తికర స్థాయిలో సాగుభూములను కలిగి ఉన్న వ్యక్తులే.,ఈ అధర్మానికి పాల్పడ్డారు. ధరణి లోని లొసుగులను అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారు. అర్హత లేకున్నా..,వారసత్వ మార్పిడి మార్గంలో దొంగ వారసులు తహశీల్దార్లను బురిడీ కొట్టించి లక్షల విలువైన సంపదను సొంతం చేసుకున్నారు. ఐతే ఈ పర్యవసానాన్ని సమర్ధించే వారూ ఉన్నారు. రైతుని ఇబ్బంది పెట్టడం న్యాయం కాదుకానీ..,“నిజమైన వారసులకు రెవెన్యూ రికార్డుల్లో స్థానం కల్పించడానికి నానా అగచాట్లకు గురిచేస్తున్న యంత్రాంగం(కొన్నిచోట్ల).,ఇలాంటి బోగస్ వారసత్వాలను ఎలా అనుమతించిందనే ప్రశ్నలు వచ్చినందునే” వ్యవహారం వీధిన పడింది. దీనికి సంబంధించిన పూర్వాపరాలిలా ఉన్నాయి.

**చట్టం చెప్పిందేమిటి ? ధరణి చేసిందేమిటి ?**

ఏజన్సీ ప్రాంతాల్లో 1970 ఫిబ్రవరి నెల 12 వ తేదీ అర్ధరాత్రి తరువాత., గిరిజనేతర రైతుల మధ్యన క్రయవిక్రయాలను నిషేధించిన విషయం మళ్ళీ చెప్పక్కర్లేదు. ఇది అందరికీ తెలిసిందే. కాకపోతే గిరిజనేతర రైతు కుటుంబాల్లోని వారసులకు మాత్రం..,భూయాజమాన్య హక్కుల మార్పిడిని అనుమతించారు. ఇదిగో ఇక్కడే ధరణి ని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడ్డారు కొందరు. ఒక భూ యజమానికి (గిరిజనేతరుల విషయం) వారసులను ఎలా నిర్ధారిస్తారనే దానిపై “హిందూ వారసత్వచట్టమనేది మనకు ఉంది” కదా. అందులో పొందుపరచిన నిబంధనలకనుగుణంగా మాత్రమే ఈ ప్రక్రియ సాగాలి. అసలు అవేమిటో కూడా ఒక్కసారి సింహావలోకనం చేసుకుందాం.

**హిందువారసత్వ చట్టంలోని మార్గదర్శకాలు :**

ఒకరి వారసత్వ హక్కులను సివిల్ కోర్టులు మాత్రమే నిర్ణయించాలి. 1956 సంవత్సరపు చట్టం నెంబర్: 30ఆఫ్ 1956 తేది: 17.06.1956 ప్రకారం, దేశంలోని జమ్ముకాశ్మీర్ మినహా తక్కిన రాష్ట్రాలన్నింటికీ భారత పార్లమెంటు వర్తింపచేసిన ఏక్ట్ ప్రకారం, వారసత్వాలను ప్రకటించేందుకు క్లాస్-1, క్లాస్-2 అనే రెండు క్యాటగిరిలను నిర్దేశించారు. క్లాస్-1లో మగ వారసుల విషయంలో కొడుకు, కూతుళ్ళు, వితంతు భార్యలు, మరణించిన కుమారుల భార్యలు ( ఈతరహా వితంతువులు తనభర్తకు చెందిన అన్నదమ్ములను తిరిగి పెళ్ళిచేసుకుంటే, మరణించిన భర్త వాటా ఆమెకు రాదు ). అలానే క్లాస్-2లో తండ్రి, కుమారుల కుమారులు లేదా కుమార్తెలు, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, అక్కచెల్లెళ్ళ కుమారులు లేదా కుమార్తెలు, ఈవిధమైన రక్త సంబంధాలను వారసులుగా ప్రకటించారు. ఐతే ఒక వ్యక్తి లేదా వ్యక్తులకు ఫలానా వారిని వారసులుగా ప్రకటించేందుకు ఇందులో రెండురకాల పద్ధతులున్నాయి. తహశీల్దార్‌కు దరఖాస్తు పెట్టుకుంటే, ఆయన అభ్యంతరాలను కాల్‌ఫర్ చేసి, అందుకు తగిన 15రోజుల గడువునిచ్చి, ఎవ్వరూ అభ్యంతరం పెట్టని పక్షంలో ప్రజాసమక్షంలో ఆ దరఖాస్తులను ఆమోదించి, వారసత్వం(సక్సెషన్), లేదా ఫ్యామిలీ మెంబర్ల సర్టిఫికెట్టు జారీ చేస్తారు. ఒకవేళ వివాదాలేమైనా ఉంటే వాటిని పరిష్కరించి తీర్పులు చెప్పే అధికారం రెవెన్యూకి ఉండదు. సివిల్ కోర్టుల తీర్పులు మాత్రమే ప్రామాణికం. ఇది చట్టం. ఎవరైనా తనను వారసునిగా ప్రకటించమనో, లేదా ఫ్యామిలీ మెంబర్‌గా డిక్లేర్ చేయమనో రెవెన్యూకి దరఖాస్తు పెడితే, అనేక కోణాల్లో పరిశీలనలు, కాలయాపన చేసే వ్యవస్థని మనం చూశాం. కానీ “ధరణి” మాత్రం సెల్ఫ్ డిక్లరేషన్లమీద వారసులను ఖరారు చేసేసి, రాజమార్గంలో డిజిటల్ పాస్‌పుస్తకాలు జారీ చేసేస్తున్నది. ఏజన్సీలోని ఒక గిరిజనేతర రైతు తన సాగుభూమిని, మరొక గిరిజనేతర రైతుకి అమ్మేస్తాడు. వీళ్ళిద్దరికీ “క్లాస్-1,క్లాస్-2” లోని ఏ క్యాటగిరిలోనూ వారసత్వముండదు. ఈ ఇద్దరి కుటుంబాలు, కొన్నికేసుల్లో సామాజిక వర్గాలు కూడా వేర్వేరు. అయినా 1/70 సవరణలను నిలువునా పాతరేసి, ఏజన్సీలో గిరిజనేతరుల అక్రమ భూక్రయవిక్రయాలను ఆ ధరణి ఆమోదించేస్తున్నది. “వారసత్వ మార్పుల” పచ్చజెండా ఊపేస్తున్నది. గిరిజన చట్టాలకు విరుద్ధంగా రెవెన్యూలో పేర్లు మారిపోతున్నాయి.

**తహశీల్దార్లు కూడా ఏమీ చేయలేని పరిస్థితి :**

భూమిని అమ్మిన వారు కొన్నవారు ఇద్దరూ వచ్చి..,తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి..,మేమిద్దరం వారసులమని చెప్పేసి ఫీజు కట్టేస్తే చాలు. అమ్మినవారి వేలిముద్రలు తీసేసుకుని యాజమాన్య హక్కులు మార్చేస్తున్నారు. ఐస్‌క్రీం కొనుక్కుని తిన్నంత తేలికైపోయింది. అసలు వీరిద్దరి మధ్యన ఏవిధమైన వారసత్వమున్నది ? కొడుకులా ? కూతుళ్ళా ? భర్తా-లేక భార్యా ? మనుమడు-లేదా మనుమరాలా ? ఈ వివరాలేవీ అవసరం లేదట. ఒక ప్రొసీజర్ ఫాలోకానక్కర్లేదట. క్రయవిక్రయదారులు తాము వారసులమని చెప్పగానే.,ధరణి తలూపేస్తున్నది. వీళ్ళు చెబుతున్నది నిజమా కాదా అని వెరిఫై చేయాల్సిన తహశీల్దార్ల అధికారాలకు కత్తెర వేసేశారు. ఈ ప్రక్రియలో ఏదైనా తేడాలొస్తే ఆ అమ్మినవారిదీ కొన్నవారిది మాత్రమే బాధ్యత అట. ఏదేని ఫిర్యాదులు వస్తే వీళ్ళిద్దరిమీద క్రిమినల్ కేసులు పెడతారు. సింగరేణి మండలంలో ఇదివరకు అదే జరిగింది. అందువల్ల ఏజన్సీలో దున్నుకున్నోడికి దున్నుకున్నంత. హిందూవారత్వ చట్టాలు-1/70 సవరణలు ఇవన్నీ “ధరణి యాప్” ముందు బలాదూర్.

# దమ్ముంటే రాజీనామా చెయ్

(మొదటి పేజీ తరువాయి..)

పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పార్టీకి రాజీనామా చేయమని సవాల్ విసిరారు. ఎవరు వెళ్లిన వచ్చే ఎన్నికల్లో వైరాలో మరల బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటి నుంచి ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్తా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ప్రతిఒక్కరూ కష్టపడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాలను గెలిపించుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు మాట్లాడుతూ 2018 సాధారణ ఎన్నికల్లో శ్రీనివాస్‌రెడ్డి ధృతరాష్ట్రుడి కౌగిలితో చాలామందికి గుండెపోటు వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టేందుకు తమ అభ్యర్థుల ఇంటి స్థలాలు ఆస్తులు వ్రాయించుకొని సంబంధిత కాగితాలను బీరువాల్లో పెట్టుకున్న చరిత్ర పొంగులేటి శ్రీనివాసరెడ్డిది అని ఘాటుగా విమర్శించారు. తన వెంట ఉన్న ఐదుగురు అభ్యర్థులకు కెసిఆర్ టిక్కెట్లు కేటాయించారని, వాళ్ళలో ఏ ఒక్కరినైనా గెలిపించుకోలేదని యద్దేవ చేశారు. జిల్లాలో స్వార్థ చింతన అత్యాశతో డబ్బు రాజకీయాలతో బయలుదేరాడని పొంగులేటిని బహిరంగంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను సంతృప్తిపరుస్తుందని కెసిఆర్‌నాయకత్వంలో మంత్రి నాయకత్వంలో వైరా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తారని, రాబోయే రోజుల్లో అనేక విధాలుగా నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. కావున మరోసారి అక్కడ



కెసిఆర్‌ని ఇక్కడ నన్ను మరల ఆశీర్వదించాలని అందరిని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, వార్డు కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, మాదినేని సునీత, కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ, చల్లగుండ్ల నాగేశ్వరరావు, ఏదునూరి పద్మజ, దేడికుమారి, పవిత్రకుమారి, లగడపాటి లక్ష్మీరాజ్యం, రామారావు, గుగులోతు లక్ష్మీబాయి, లగడపాటి ప్రభాకర్, సూర్యదేవర శ్రీధర్, ఏదునూరి శ్రీను, కన్నెగంటి ఉస్సున్, మరికంటి శివ, వివిధ మండలాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి..)

ద్వారం వద్ద ఆందోళన నిర్వహించారు. నిబంధనల ప్రకారం తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై అధికార పార్టీ పెద్దలు దౌర్జన్యాలను ఖండించారు. సమత ఆత్మహత్యాయత్నంకు కారకులైన బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై జడ్జి సమక్షంలో వాంగ్మూలం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై ఖమ్మం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

# అమెరికాలో మధిర విద్యార్థి మృతి

(మొదటి పేజీ తరువాయి..)



ఎంఎస్ విద్యనభ్యసిస్తున్న సాయి ఆ ప్రాంతంలో ఉన్న గ్యాస్ పెట్రోల్ బంకులో పార్ట్ టైం ఉద్యోగం చేసుకుంటున్నాడు. ఇతనితో పాటు మరో సహచర మిత్రుడుతో కలిసి బంకులు పనిచేస్తున్న సమయంలో సెక్యూరిటీగార్డ్ వద్దనున్న తుపాకీని పరిశీలిస్తున్న క్రమంలో మిస్‌ఫైర్ అయ్యింది. అఖిల్ సాయి తలలోకి బుల్లెట్ దూసుకెళ్లడంతో అక్కడి సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అఖిల్ మృతిచెందాడు. పిల్లలను చదివించుకుని ప్రయోజకులను చేసేందుకు గాను ఎన్నో ఆశలతో కొడుకును ఉన్నత విద్యాభ్యాసానికి పంపామని , తమ కొడుకు ఇలా ప్రమాదానికి గురై మృతి చెందుతాడని ఊహించలేదని మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మంగళవారం తెల్లవారుజామున ఈ వార్త తెలియడంతో వారి కుటుంబాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. సాయి మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు గాను అమెరికాకు చెందిన తానా ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిసింది.

# జగన్ జైలుకుపోతే షర్మిలకు అవకాశం వస్తుంది

**-వైఎస్ఆర్ కుటుంబం తెలంగాణ వ్యతిరేకులు**

**-ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త : వైఎస్ఆర్ కుటుంబం మొత్తం తెలంగాణ వ్యతిరేకులని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విమర్శించారు. మంగళవారం డివిజన కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి ఇంటివద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023-24ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావు అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఈబడ్జెట్ సంక్షేమ బడ్జెట్ అనడంలో ఎలాంటి సందేహం లేదని, లక్షకోట్లు సంక్షేమానికి కేటాయించడం దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టలేదని పేర్కొన్నారు. వైఎం ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిళ బడ్జెట్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. వైఎస్ కుటుంబం మొదటి నుంచి తెలంగాణ వ్యతిరేకమన్నారు. సమైక్యాంధ్ర మా నినాదం అని ఊరూర తిరిగిన వ్యక్తి షర్మిళ అని నిజంగా ఆమెకు ఆంధ్రాలో రాజకీయంగా అన్యాయం జరిగిందని తెలిపారు. జగన్ సీబీఐ కేసులో జైలులో ఉన్నప్పుడు షర్మిళ, విజయమ్మలు పాదయాత్రలు చేసి జగన్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. జగన్ వీళ్లకు రాజకీయంగా అన్యాయం చేశారని అందుకే షర్మిళ వెంటనే ఆంధ్రకు వెళ్లి అక్కడి ప్రజలకు మొరపెట్టుకోవాలని సూచించారు. రేపోమాపో జగన్ జైలుకు పోతే షర్మిలకు అవకాశం వస్తుందన్నారు. అనవసరంగా ఆమె తెలంగాణలో తిరిగి ఆమె సమయాన్ని, శక్తిని వృధా చేసుకోవద్దని హితవుపలికారు. సమావేశంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, పోగుల సారంగపాణి, లింగారెడ్డి, అనుమాల మల్లేశం, రాజాక్‌యాదవ్, మారజోడు రాంబాబు, బూర్ల శంకర్, సుధాకర్‌బాబు, కోతిరాములు, జీడిప్రసాద్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ తల్లాడలో మంగళవారం రాత్రి సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాస్తారోకో అనంతరం రింగ్ రోడ్ సెంటర్లో దిష్టిబొమ్మను దగ్ధం చేసి ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం పిలుపునిచ్చిన నేపథ్యంలో కృష్ణ మాదిగను ప్రభుత్వం బలవంతంగా అరెస్ట్ చేయడాన్ని ఎంఆర్‌పిఎస్ జాతీయ కోల్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ తీవ్రంగా ఖండించారు. దళితుల పట్ల నిర్లక్ష్యం వైఖరి అవలంబిస్తూ ప్రజావ్యతిరేక కార్యక్రాలకు పాల్పడుతుందని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగను దౌర్జన్యంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దారెల్లి వెంకటేశ్వరరావు, ఇస్నేపల్లి అశోక్, తల్లాడ మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు గార్లపాటి రాంబాబు, ఎంఎస్‌పి మండల నాయకులు గుండ్ల



భూషీగౌడ్, ఎంఎస్‌ఎఫ్ మండల నాయకులు కొంగల బాబూరావు, మారెంపూడి శ్రీను, తడికమళ్ళ పుల్లారావు, మారెంపూడి రవీంద్ర, కొమ్మిగిరి వెంకటేశ్వర్లు, తడికమళ్ళ కిషోర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలి

ముదిగొండ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

రైతులు భూమిలో భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలని మండల వ్యవసయాధికారిని మందుల రాధ మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని వనం వారి కృష్ణాపురం రైతు వేదికలో భూమిలో భాస్వరాన్ని కలిగించే జీవన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె



మాట్లాడుతూ.... దీనివల్ల రైతులకు రసాయన ఎరువుల ఖర్చు తగ్గడంతో పాటు భూసారం అభివృద్ది చెందతుందన్నారు. రైతులు పంట అధిక దిగుబడి సాధించాలనే తపనతో రసాయన ఎరువులు వాడొద్దన్నారు. భాస్వారాన్ని కరిగించే జీవన ఎరువులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బత్తుల నవీన్, రైతులు దండ రామారావు, యలమద్ది సతీషన, బత్తుల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

.

## నడికూడ స్కూల్ హెడ్‌మాస్టర్ వర్సెస్ నడికూడ గ్రామ సర్పంచ్

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండల కే ంద్రంలోని నడికూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయుడు పటా ్టభి,నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు మద్య జరుగుతున్న డిస్కర్షన్ మండలంలో చర్చనీయాంశంగా మారింది.నడికూడ మండల కేంద్రంలోని పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేసిన పనులకు సంబందించి మంజూరయిన బిల్లులు పాఠశాల అకౌంట్‌కు జమయిన డబ్బులు ఇవ్వడం లేదని ప్రధానోపాద్యాయుడు పట్టాభిపై గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు ఆరోపణ చేయడం జరిగింది.దీనికి ప్రధానోపాద్యాయుడు పట్టాభి సర్పంచ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని తెలుపుతూ చేసిన పనులు జిల్లా కలెక్టర్ తెలిపిన విదంగా లేవని వీటికి సంబందించి సంబందిత అధికారికి తెలియజేయగా వాట్సప్‌లో ఫోటోలు పంపాలని కోరగా పంపానని తర్వాత గ్రామ సర్పంచ్ గ్రామస్తులతో తనపై దాడికి ప్రయతి ్నంచి విదులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు.తను మండలంలో మన ఊరు మన బడి కార్యాక్రమానికి మరియు పీఎం శ్రీ కార్యక్రమంకు నోడల్ అధికారిగా ఉన్నందున పాఠశాలలో చేస్తున్న పనులను పరిశీలించి జిల్లా కలెక్టర్ రివ్యూ మీటింగ్‌లో తెలపవలసి ఉంటుందని అన్నారు.నడికూడ మండలం కేంద్రంలో సర్పంచ్ చేసిన పనులకు సంబందించి ఎంబి రికార్డ్ చేయాల్సింది సంబందిత ఇంజనీర్ అదికారులదని దీనికి పాఠశాల ప్రధానోపాద్యాయులకు ఎలాంటి సంబందం ఉండదని తెలిపారు.గత నెల 30 వ తేదీనా 2,13,637 రూపాయల చెక్కు నిబందన మేరకు అకౌంట్ పే చెక్కు ఇచ్చినందకు సర్పంచ్ గొడవ చేసినట్లు ప్రధానోపాద్యాయుడు పట్టాభి తె ా లి ఎ ా ం ు . న ు ం ్ర ం చ్ రవిందర్‌రావు,ప్రదానోపాద్యాయుడు పట్టాభి వీరి మద్య జరుగుతున్న డిస్కర్షన్‌పై గ్రామంలో,మండలంలో చర్చ జరుగుతుంది.

# చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**-రెండు తులాల బంగారం, రెండు తులాల వెండి స్వాధీనం**

**-మణుగూరు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:

పలు చోట్ల దొంగతనానికి పాల్పడిన ఒ వ్యక్తిని మణుగూరు పోలీసులు అరెస్టు చేసి అతడి వద్ద నుండి బంగారం, వెండి వస్తులువు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వీఎం బంజరకు చెందిన తూరపాటి ప్రసాద్ అనే వ్యక్తి గత కొంత కాలంగా మణుగూరు, పాల్వంచ, సూర్యపేట ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతుండటంతో విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ సీఐ వేణుచందర్, మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎస్సై సురేష్, రాజ్‌కుమార్, పురుషోత్తంలు మంగళవారం మణుగూరులో పట్టుకున్నారు. అతడి వద్ద నుండి రెండు తులాల వెండి, రెండు తులాల బంగారం వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పాల్వంచ, సూర్యపేట పరిధిలో దొంగతనాల్లో బంగారం వస్తువులు సుమారు 10 తులాలు త్వరలో రికవరీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యక్తిపై ఖమ్మం, సూర్యపేట, వరంగల్, హసన్‌పర్తి, పాల్వంచ, మణుగూరు



పోలీసు స్టేషన్‌లో సుమారు 30 దొంగతనం కేసులు ఉన్నాయని, ఇప్పటికే హసన్‌పర్తి, ఖాజీపేట పోలీసులు నిందితుడిపై పీడీ యాక్టు పెట్టి జైలుకు పంపించడం జరిగిందన్నారు. జైలు నుండి బయటకు వచ్చాక మళ్లీ పలు దొంగతనాలకు పాల్పడుతూ మణుగూరు పోలీసులకు పట్టుబడినట్లు ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎస్సై రాజ్‌కుమార్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఆరెకుల ఆత్మగౌరవ భవన నిర్మాణ ప్రారంబోత్సవ సభకు తరలిరావాలి

నడికూడ,ప్రభాతవార్త:

ఈ నెల 15 వ తేదీనా ఉప్పల్ భగాయత్‌లో జరిగే ఆరె కుల ఆత్మగౌరవ భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి నడికూడ మండలం నుండి ప్రతీ ఒక్కరు భారీగా తరలిరావాలని హన్మకొండ జిల్లా అద్యక్షుడు హింగె శివాజీ,నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్ పిలుపునిచ్చారు.

## నేరాలు-దారుణాలు


### అనారోగ్యంతో దేవుడు ఆంబోతు మృతి



సుజాతనగర్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో 2007వ సంవత్సరం నుంచి 16 సంవత్సరాల పాటు ఉన్న దేవుడు ఆంబోతు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. గత మూడు రోజులుగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పెద్దలు సహకారంతో పశువైద్యులు వైద్యం అందించారు. వయసు రీత్యా ఎక్కువ కావడంతో అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి పసుపు కుంకుమ చల్లుతూ డప్పు చప్పుళ్లతో ట్రాక్టర్‌పై ఎక్కించి ఊరేగించారు. ఎన్నో ఏళ్లుగా గ్రామంలో దేవుడు ఆంబోతుగా పిలవబడి చనిపోవడంతో ఒక్కసారిగా గ్రామస్తులంతా కన్నీరు పర్యంతమయ్యారు. ఇది చూడటానికి పిల్లలు, పెద్దలు, మహిళలు, గ్రామస్తులంతా ఊరేగింపులో పాల్గొని దర్శించుకొని బాధపడానడరు. అనంతరం స్థానిక వాగులో ఖననం చేశారు.

### వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు,అధికారులు



కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

కామేపల్లి పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్ సోదరుడు అశోక్‌కుమార్,సంధ్య వివాహ రిసెప్షన్ పండితాపురంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని అధికారులు,ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది,రాజకీయ పక్షాల నాయకులు,గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీరా రామదాసునాయక్,జె.లూసీ,మూడు దుర్గాజ్యోతి,బాలు నాయక్,లకావత్ సునీత,నాయకులు అంతోటి అచ్చయ్య,మూడు కృష్ణప్రసాద్ నాయక్,జల్లి రాములు పాల్గొన్నారు.

### అంబేద్కర్ నగర్, కొత్త వెంకటగిరి గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు



తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

మండల పరిధిలోని అంబేద్కర్ నగర్, కొత్త వెంకటగిరి గ్రామాల్లో మంగళవారం కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు. ఈ శిబిరాల్లో 256 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 52 మందికి కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు. ఈ రోజు మంగాపురం, రామచంద్రాపురం గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ రత్నమనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ సర్పంచ్ కిరణ్‌కుమార్, కొత్త వెంకట గిరి సర్పంచ్ సంతోషం, హెల్త్ సిబ్బంది భాస్కర్, కొత్తా పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి, సతీష్, శ్రీనివాస్, తేజశ్వని, మాధవి, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు వెలుగులు నింపిన సీఎం కేసీఆర్

**మాట నిలుపుకున్న మంత్రి పువ్వాడ**

**సీఎం కేసీఆర్... మంత్రి పువ్వాడ**

**చిత్రపటాలకు జర్నలిస్టుల**

**పాలాభిషేకం**



ఖమ్మం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ఈ నెల 10న లేదా 14న మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఇండ్ల పట్టాలు పంపిణీ చేయనున్న నేపధ్యంలో జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ టీయుడబ్ల్యుజే టిజెఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మంత్రి తన్నీరు హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేస్‌బాబు మాట్లాడుతూ.... జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల స్థలాల హామీని తూచా తప్పకుండా మాట నిలబెట్టుకున్న నాయకుడు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అని అన్నారు. జర్నలిస్టులు అనేక ఏళ్ళుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని , వాళ్ళకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం కేసీఆర్‌ను ఒప్పించి ఖమ్మంలో జరిగిన భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ చేత స్పష్టమైన హామీని ఇప్పించడంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సఫలీకృతులు అయ్యారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ సారథ్యంలో ఎవ్వరికి అనేక దఫాలుగా మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసి వినతిపత్రాల రూపంలో అభ్యర్ధించడం జరిగిందని, వివిధ రూపాలలో తలపెట్టిన ఉద్యమాల ఫలితంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి జీవన్‌రెడ్డి, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యల్లమందల జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె జానీపాషా, జిల్లా నగర నాయకులు పానకాలరావు, వల్లూరి సంతోష్, జక్కుల వెంకటరమణ, ఆర్‌కె తిరుపతిరావు, రోసిరెడ్డి వెంకటరెడ్డి, రంజాన్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గ్రంథాలయంలో నూతనంగా రూ. 25లక్షలతో రీడింగ్ హాల్ ప్రారంభం

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా రూ. 25లక్షలతో ఏర్పాటు చేసిన రీడింగ్ హాల్‌ను మంగళవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, మేయర్ నీరజ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, కార్పొరేటర్ పాలేపు విజయ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీలో ముదురుతున్న వర్గపోరు

**-మండల ప్రధాన నేత ఒంటెద్దు**

**పోకడలతో దిగజారుతున్న**

**పార్టీ ప్రతిష్ట**

**-ఆ నేత తీరుపై ఉద్యమకారులు,**

**సీనియర్లలో అసంతృప్తి**

**-ఎమ్మెల్యే పర్యటనకు సైతం**

**దూరమంటున్న వైనం**

ములకలపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ములకలపల్లి మండలంలో అధికార పార్టీ వర్గపోరు రోజురోజుకు ముదురుతోంది. అధికార పార్టీలో మండల ప్రధాన నేత తీరు ఆ పార్టీలో తలనొప్పి తెచ్చిపెట్టేలా ఆయన వ్యవహార శైలి ఉండటంతో సీనియర్ నాయకులు, ఉద్యమకారులు సైతం గత కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. దళితబంధు లబ్దిదారుల ఎంపిక...ప్రభుత్వం నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల నిధులతో మండలంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల విషయంలోనూ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను సంప్రదించకుండానే ఆ నేత ఏకపక్షంగా వ్యవహరిస్తూ పార్టీ ప్రతిష్టను దిగజార్చుతున్నాడనే వాదనలు బహిరంగంగానే వినవస్తున్నాయి. గతంలో మండలంలో దళితబంధు కింద 13 యూనిట్లు మంజూరైన క్రమంలో అధికార పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులను సంప్రదించకుండానే మండల ప్రధాన నేత లబ్దిదారుల ఎంపిక ఏకపక్షంగా చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. దీంతో ఆ నేతపై గుర్రుగా ఉన్న కొందరు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు అప్పట్లో ఎమ్మెల్యే మెచ్చాను కలిసి మండల ప్రధాన నేత తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అంతేకాకుండా మండలానికి వస్తున్న నిధుల విషయంలో కింది స్థాయి నాయకులు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను సంప్రదించకుండానే మండల ప్రధాన నేత తనకు ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ పార్టీని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నట్లు పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అధికారిక కార్యక్రమాలు జరిగితే వాటి సమాచారం సైతం ఇవ్వకుండా ఏకపక్షం ధోరణితో ఉన్నట్లు అసంతృప్తిదారులు మండిపడుతున్నారు. 2022-2023 ఉపాధిహామీ పథకంలో సుమారు రూ.4కోట్ల సీసీ రోడ్ల పనులు మండలానికి రావడంతో అందులో రూ.2కోట్ల పనులు గత ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గెలుపుకోసం సహకరించిన ఇసుకర్యాంపు నిర్వాహకులకు అప్పగించడం పట్ల మరింత ఆగ్రహానికి గురైయ్యారు.దీంతో విసుగుచెందిన అసంతృప్తి దారులు ప్రజాప్రతినిధులు, సాక్షాత్తు ఎమ్మెల్యే కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఎమ్మెల్యే మండలంలో కార్యక్రమాలకు వచ్చిన సమయంలో ఆ నాయకులు కనిపించకపోవడంతో అధికార పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయిందా అనే చర్చ సైతం ఇతర పార్టీల నాయకుల్లో జరుగుతోంది. ఇప్పటికే తుమ్మల, పొంగులేటి రెండు వర్గాలుగా విడిపోయి తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో తుమ్మల, పొంగులేటి వేర్వేరుగా ఆత్మీయ సమావేశాలు సైతం నిర్వహించిన సంగతి పాఠకులకు విధితమే. అంతేకాకుండా ఖమ్మంలో సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండలంలో ముఖ్యనాయకులు పట్టుమని పది మందిని కూడా తీసుకువెళ్లలేదనే గుసగుసలు సైతం లేకపోలేదు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కిందిస్థాయిలో పార్టీ బలంగానే ఉన్నప్పటికీ నాయకుల్లో కొరవడిన చిత్తశుద్ధి, సఖ్యత లేకపోవడంతో ఆ పార్టీ ప్రతిష్ట రోజురోజుకు దిగజారుతుందనే ఆ పార్టీ కార్యకర్తలే ఆవేదన వ్యక్తం చేయడం శోచనీయం. ఇదిలా ఉండగా గత రెండురోజుల క్రితం సీనియర్ నాయకులు అందరూ ఒక చోట రహస్య సమావేశం ఏర్పాటు చేసుకుని పెద్దాయనను కలిసి మండలంలో జరుగుతున్న పరిణామాలను వివరించి ఆయన తుది నిర్ణయాన్ని పాటించాలని చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**ముదురుతున్న వర్గపోరుతో ఒంటరవుతున్న ఎమ్మెల్యే మెచ్చా....**

ఏజెన్సీ మండలమైన ములకలపల్లిలో తాజాగా నెలకొన్న వర్గపోరుతో అధికార పార్టీ ఎమ్మెల్యే మెచ్చా ఒంటరవుతున్నారనేది బహిరంగ సత్యంగా కనిపిస్తోంది...ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. మండలానికి దిశ నిర్దేశం చేయాల్సిన మండల ప్రధాన నేతే సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలుపుకుని పోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇటు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, అటు పార్టీ నాయకత్వ బాధ్యతను మరిచి వర్గపోరుకు ప్రధాన కారణమవుతుండటంతో పార్టీ ప్రతిష్ట భ్రష్టు పట్టిందని ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకోవడంతో నేతలను ఏకతాటిపై నడిపించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు ఉండటంతో ఈ వర్గపోరుతో ఆయన ఒంటరవుతున్నారని బహిర్గతమవుతోంది. ఇదిలా ఉండగా తుమ్మల వర్గానికి మండల అధ్యక్షుడు ప్రాతినిధ్యం వహిస్తుండగా, పొంగులేటి వర్గానికి రైతుసమన్వయ సమితి అధ్యక్షుడు ప్రాతినిధ్యం వహిస్తూ వస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు రానున్న తరుణంలో ఇప్పటికే మండల ప్రధాన నేతగా తన తీరు మార్చుకుని అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లి మండలంలో గులాబీ గుభాళించేలా చూడాలని ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు.

## నిరుద్యోగులకి వెంటనే నిరుద్యోగ భృతిని ఇవ్వాలి

**జిల్లా డీవైఎఫ్ఐ జిల్లా సహాయ**

**కార్యదర్శి కూరాపాటి శ్రీనివాస్**

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :




నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ విపి గౌతమ్‌కి డివైఎఫ్ఐ వన్‌టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. నూతనంగా నిర్మించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఖ్య పాలనాధికారి విపీ గౌతమ్‌ని మిగతా ఉన్నతాధికారులను కలిసి నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని, యువజన రంగా సమస్యలు కూడా పరిష్కార మార్గాలు చూపాలని డీవైఎఫ్ఐ ఖమ్మం వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ వన్ టౌన్ కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీను మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్ళు అవుతుంది. అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతి జిల్లాలో ఎమ్మెల్యేలు ,ఎంపీలు అనేక సందర్భాల్లో ఓన్నో పబ్లిక్ మీటింగ్‌లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని మాటిచ్చారు. కానీ ఇంత వరకు ఇవ్వడం లేదు. 23, 24సంవత్సరకాలం చివరి బడ్జెట్లో కూడా నిరుద్యోగులు యువజన రంగా సమస్యలకు నిరాశపరిచింది. రాష్ట్రంలో నిరుద్యోగం ఉపాధి అవకాశాల్లో మిగతా రాష్ట్రాల వారీగా మెరుగ్గా ఉన్నప్పటికీ ఇంకా రాష్ట్రంలో నిరుద్యోగంలో నానాటికి పెరుగుతుంది. త్వరగా నిరుద్యోగ సమస్యలను ఆదుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రభుత్వంపై ఉన్నది. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే గనుక రానున్న రోజుల్లో నిరుద్యోగులతో పోరుకు సిద్ధమే కదులుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగులందరు కూడా కదలని ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం టౌన్ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు రావులపాటి నాగరాజు, ఎలగందుల అనిల్‌కుమార్, వెంకటరమణ, నరేష్ పాల్గొన్నారు.

## నేతకాని కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



భూపాలపల్లి మండల నేతకాని సంఘం నూతన కమిటీ ఎన్నిక జిల్లా కమిటీ ఆద్వర్యంలో జరిగింది. మండల అద్యక్షుడుగా దుర్గం సాగర్, మహిళా అద్యక్షురాలుగా చల్లూరి శ్రీలత, యూత్ అద్యక్షుడుగా చల్లూరి మహేష్, విద్యార్థి విభాగంకు దుర్గం అంజనేయులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షుడు తిరుపతి, జిల్లా అద్యక్షుడు రాజమౌళి, మహిళ అద్యక్షురాలు దుర్గం రాధ, జిల్లా యూత్ అద్యక్షుడు బౌతు రమేష్ ఆద్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది.

## మినీ మేడారం తిరుగు పండుగ...!!

తాడ్వాయి, ప్రభాతవార్త : మినీ మేడారం జాతరను పురస్కరించుకుని నాలుగు రోజుల పాటు మేడారంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నేడు బుధవారం సమ్మక్క సారలమ్మ పూజారులు మినీ జాతర తిరుగు పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేడారం కన్నెపెల్లి ఆలయాల్లో పూజలు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఆలయాలను శుద్ధి చేసేందుకు అన్ని విధాలుగా పనులు చేస్తున్నారు. సమ్మక్క సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలునిర్వహించేందుకు పూజారులు మంగళవారం రోజున సాయంత్రం సమావేశమయ్యారు. అంతేకాకుండా తిరుగుపండుగతో జాతర ముగిసినట్లు అవుతుందని తెలిపారు. వేలాదిమంది భక్తులు మేడారంను సందర్శించి వన దేవతలకు మొక్కులు సమర్పించి చివరి రోజున వెళ్ళారని తెలిపారు. నాలుగు పాటు జరిగిన మినీ మేడారానికి అన్ని శాఖల అధికారులు కూడా సకల సౌకర్యాలు కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులంతా బుదవారం రోజున తిరుగుపండుగ చేసేందుకు కార్యక్రమాలను నిర్వహించుకున్నట్లు తెలిపారు. మళ్ళీ మహాజాతరకే వస్తామని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య ఆదేశాల మేరకు ఐటిడిఏ పీవో అంకిత్ జాతర జరిగిన నాలుగు రోజుల పాటు జాతర పరిసరాల్లో పర్యటించి పరిశీలించారన్నారు. అంతేకాకుండా భక్తుల రద్దీ లేకుండా జిల్లా ఎస్పీ గౌస్‌వాలం ఆదేశాల మేరకు పోలీసు అధికారులు పసరా సీ.ఐ శంకర్ తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు, ములుగు సీ.ఐ సీసీఎస్ రవీందర్, వీరితో పాటు ఏటూరునాగారం ఏఎస్పీ, కన్నాయిగూడెం, వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపేట, పసరా, ములుగు మండలాలకు చెందిన ఎస్సైలు, డివిజన్ స్థాయి అదికారులు కింది స్థాయి సిబ్బంది ఎంతో సేవలు అందించారని, పూజారులు వారి సేవలను కొనియాడారు.

# పాఠశాలలను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి 07,(ప్రభాతవార్త): జిల్లావ్యాప్తంగా మన ఊరు మనబడి పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి అయిన వాటికి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ శిక్షణ కలెక్టర్ పంకెశ్వర్‌తో కలసి అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఊరు మనబడి జిల్లాలో 316పాఠశాలలకు గాను 32మాత్రమే పనులు పూర్తి అయ్యాయని మిగతా పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఆర్ అండ్ బి అధికారి



తనేశ్వర్, పంచాయతీ,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

-గ్రామస్థాయిలో సంక్షేమ అభివృద్ధిపై పరిశీలన

జిల్లాలోని ఎంఆర్‌డి ఆదేశాల మేరకు ఎన్ఎఎన్ టీం జాతీయస్థాయి మానిటరింగ్ టీం గత నెల 31నుండి మంగళవారం వరకు గార్ల, కురవి, దోర్నకల్ మండలాల పరిధిలో ఎంపికైన 10గ్రామ పంచాయతీలలో గ్రామీణ అభివృద్ధి శాఖ రూపొందించిన సంక్షేమ పథకాల అమలు తీరు, గ్రామపంచాయతీల పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు.

# ఈసారైనా పోడు పట్టాల మూర్తం కుదిరేనా

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

2018నుండి పోడు భూములకు హక్కుపత్రాలు ఇస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్న మాటలు నీటి మూటలు గానే మిగలుతున్నవి. సాక్షాత్తు సియం నోటి నుండే పోడు సాగులో ఉన్నగిరిజనులకు పట్టాలు ఇస్తామని ఊరిస్తున్నారే తప్ప నేటికి చేతికి వచ్చింది లేదు. ఆ భూమిపై రైతు బందుతీకున్నది లేదు.2022డిసెంబరులోనే పట్టాలపంపిణీ సియం చేతుల మీదుగానే మానుకోట నుండే ప్రారంబిస్తామని జిల్లామంత్రి సత్యవతి రాథోడ్ మరోమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావులతోపాటు యంపిలు ఎమ్మెల్యేలు ప్రతి మీటింగ్‌లో పోడు పట్టాలు ఇస్తామని చెబుతూనే ఉన్నారు.సియం నూతన కలెక్టరేట్‌ప్రారంభం చేసిన సమయంలోనే పోడు హక్కుపత్రాలు ఇస్తామని మంత్రులు చెప్పిన మాటలకు నిజమేన నమ్మడం, సియం వస్తే హక్కుపత్రాలు వచ్చినట్లేనని గిరిజనులు అనుకుంటే అందుకు బిన్నంగా జరిగింది. సియం జనవరిలో వచ్చి నూతన కలెక్టరేట్ కార్యాలయం ను ప్రారంబించి అనంతరం జరిగిన సభలో ప్రతిపక్షాలను ప్రదానంగా బిజెపిపై విమర్శలు బిఆర్ఎస్ పార్టీ అవసరం తదితరవిషయాలను సభలో ప్రస్థావించిన సియం పోడు పట్టాలు ఎందుకుఇవ్వలేక పోయ్యామో అనే విషయంను కనీసం ప్రస్థావించక పోవడంతో గిరిజనులు అసంతృప్తిని వ్యక్తం చేసిన విషయం విదితమే .ఇదే సమయంలో సియం స్వయంగా తానే వచ్చిపోడు హక్కుపత్రాలు ఇస్తానని చెప్పిన దానిపై ప్రతిపక్షాలు పోడురైతులను సమీకరించి ప్రభుత్వంపై తేవాల్సినంత ఒత్తిడిని తేలేకపోయ్యారనే విమర్శలు ఉన్నవి. రాష్ట్రవ్యాప్తంగా పోడు సర్వే 2022 డిసెంబర్‌లోనే పూర్తిఅయ్యింది. అర్హుల జాబితా కూడా అదికారులవద్ద ఉన్నది.పోడు రైతుల భూములకు సంబందించి ఆర్‌డిఓ ఎఫ్‌డిఓ,డిటిడబ్యూఓలతో ముగ్గురు యంపిటిసిలు,డివిజన్‌స్థాయిలో సర్వేచేసి ఎస్‌డిఎల్‌సి అందజేశారు.అటు తర్వాత కలెక్టర్ ,డిఎఫ్ఓ,డిటిడబ్యూముగ్గురు జడ్‌పిటిసిలతో కూడిన జిల్లాకమిటి డివిజన్ నుండివచ్చిన పోడు భూముల వివరాలకు సంబందించి డిఎల్‌సి కూడా అమోద ముద్రవేసినట్లుతెలిసింది. వారం రోజులక్రితం మంత్రి కలెక్టర్ కార్యాలయంలో పోడు పై సమీక్ష కూడా చేశారు. పోడు రైతులకు హక్కుపత్రాలు ఇస్తామని కూడా చెప్పారు .ఎన్నికలు ముందస్తుగా, గాని లేదంటే నవంబరులో జరిగే అవకాశాలు ఉండటంతో ఈసారి తప్పనిసరిగా పోడు పట్టాలు ఇచ్చినతర్వాతనే ఎన్నికలకు రాష్ట్రప్రభుత్వం పోయ్యేఅస్కారం ఉందనేది ఈ ప్రాంత ప్రజలు అబిప్రాయపడుతున్నారు.కాని గత అనేక సంవత్సరాలుగా పోడు భూమిపై ఏలాంటి హక్కులేకుండానే సాగుచేసుకును బతుకు బండిని లాగిస్తున్న గిరిజనులకు ఈసారైనా హక్కుపత్రాలు ఇచ్చే మూర్తంను ప్రకటించి నిజం చెయ్యాలని అదివాసి,లంబాడ ,ఎరుకల జాతి కోరుతున్నది.ప్రభుత్వం పట్టాలు ఇస్తే సరేసరి లేదంటే ఈ విషయంలో ప్రతిపక్షాలు ప్రదానంగా కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహంతో ముందుకు పోతుందో చూడాలి గిరిజనులు మాత్రం పోడు పట్టాల మూర్తం కోసం ఎదురుచూస్తున్నారు.

# నేడు మానుకోటకు హాత్ సే హాత్ జోడో యాత్ర

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఈనెల 6నుండి హాత్ సే హాత్ జోడో యాత్ర సమ్మక్క సారలమ్మ దేవతల నుండి ప్రారంబించారు . ఈనెల 8న మానుకోట నియోజకవర్గంలో కొనసాగుతుందని ఈయాత్రలో ప్రజలు అదికసంఖ్యలో పాల్గోని విజవంతం చెయ్యాలని కేంద్రమాజీమంత్రి పోరిక బలరాంనాయక్,టిపిసిసి జనరల్ సెక్రటరీ వెన్నం శ్రీకాంత్ రెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు భరత్ చందర్‌రెడ్డి లు కోరారు .మంగళవారం జిల్లాకేంద్రంలోని భరత్ చందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంగళవారం రాత్రి కేసముద్రం



మండలం పెనుగొండలో రాత్రి అక్కడ బసచేస్తారని బుదవారం ఉదయం 8గంటల 30నిమిషాలకు పాదయాత్ర ప్రారంభమై మద్యాహ్నానం ఈదులపూసపల్లికి చేరుకుంటుందనిఅక్కడే బోజన విరామం, 1గంటనుండి 3గంటలవరకు నియోజకవర్గం బూత్ కోఆర్డినేటర్స్ ,మీడియా వారితో చిట్ చాట్ ఉంటుందని తెలిపారు.ఈదులపూసపల్లి నుండి 3గంటలకు బయలు దేరిన పాదయాత్ర జిల్లాకేంద్రంలోని బస్టాండ్ మీదుగా మదర్‌థెరిస్సాఅటునుండి అండర్‌బ్రిడ్జి, నెహ్రూసెంటర్, ముత్యాలమ్మగుడి వద్ద సాయంత్రం 6గంటలకు సభ ఉంటుందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐసిసి సెక్రటరీ రోహిత్‌చౌదరి,పెద్దపెల్లి మాజీఎమ్మెల్యే విజయ్‌రమణారావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు నునావత్ రాధ,పిసిసిసభ్యులు దశ్రునాయక్,జిల్లానాయకులు గణపురవు అ ం జ య ్ య , చ ్ ం ్ ద ల ఉదయ్‌చందర్,యాదవరెడ్డి,యూత్‌కాంగ్రెస్.,ఎన్ ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

# కంటివెలుగు పథకం దేశానికే ఆదర్శం

మరిపెడ,ఫిబ్రవరి 07,(ప్రభాతవార్త): దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో మరిపెడ పరిధిలోని 6,7,8,9,14 వార్డుల్లో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18సంవత్సరాలు నిండిన వారందరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్యశిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళ అద్దాలు, చుక్కల మందు అవసరమైన వారికి కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.




## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కమిటీ ఎన్నిక



బోనకల్, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త): బోనకల్ మండలంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కమిటీ ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా వజ్రాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల అప్పచారి, కోశాధికారిగా రావుట్ల వెంకటాచారి, గౌరవాధ్యక్షులుగా పతంగి శ్రీనివాస్, ఉప్పు ఉపాధ్యక్షులుగా రావుట్ల రామాచారి , తాటికొండ కృష్ణమాచారి , రామడుగు నరేష్, సహాయ కార్యదర్శిగా పిన్నం నరేష్, ఆర్గనైజ్ సెక్రటరీగా చిట్టెన్నోడు సతీష్, ప్రధాన కార్యదర్శిగా ద్రోనోజుల కోటేశ్వరరావులు నూతన కమిటీ కార్యవర్గాన్ని జిల్లా కమిటీ అధ్యక్షులు, కార్యదరుశులు రుద్రాక్షపల్లి నర్సింహాచారి, బాణాల శంకరాచార్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వీరికి ఎన్నికల నియమానిక పత్రాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం అన్ని గ్రామాల నుండి విశ్వబ్రాహ్మణ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెందోట సోమేశ్వరచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి శంకరాచార్యులు , రాష్ట్ర ప్రచార కార్యదర్శి రుద్రాక్షల నర్సింహాచారి, రాష్ట్ర కార్యదర్శి, బోనకల్ మండల అధ్యక్షులు వజ్రాల సత్యనారాయణచారి, బూర్గుల అప్పచారి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



మరిపెడ,ఫిబ్రవరి 07, (ప్రభాతవార్త): తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని బిఆర్ఎస్ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర అండ్ బి అతిథిగృహ ఆవరణలో పట్టణ మైనార్టీల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రబడ్జెట్‌లో మైనార్టీలకు 2200నిధులు కేటాయించి సముచిత న్యాయం కల్పించినందుకు హర్షిస్తూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సత్తార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు ఎస్‌కె కైరున్నీసా భేగం, హుస్సేన్, శ్రీపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి,మహబూబ్, జానీమియా, యాకుబ్‌పాషా, ఖాసీం, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రబడ్జెట్‌లో కార్మికుల సంక్షేమానికి మొండిచేయి

మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఫిబ్రవరి07, (ప్రభాతవార్త): ఇటీవల రాష్ట్రప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లక్షలాది కుటుంబాలకు సేవలందిస్తున్న ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ హమాలీ భవన నిర్మాణ రంగాలల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం పట్ల మొండిచెయి చూపిందని సీఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఖజానాను నింపే కార్మికుల సంక్షేమబోర్డు ఏర్పాటు ప్రస్తావన లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికై కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట నాగన్న, బండ్ల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 11, 12 తేదీల్లో జర్నలిస్టుల శిక్షణా తరగతులు

## - టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే జర్నలిస్టుల శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని లోతువాగు పంచాయతీలోని రైతు వేదికలో టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కొత్తగూడెం మహిళా కళాశాలలో రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు ఉంటాయని, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రొఫెసర్ గంట చక్రపాణి, సీనియర్ ప్రొఫెసర్లు శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి శిక్షణ ఇసానతరని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, శిక్షణ లక్ష్యంగా అల్లంనారాయణ సారధ్యంలో తెలంగాణ మీడియా అకాడమీ పనిచేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ సమావేశంలో షఫీ, వట్టికొండ రవి, నరసింహారావు, చంద్ర నరసింహారావు, గుర్రం రాజేష్, మోటమర్రి రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, చింతల చిరంజీవి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

చుంచుపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



మండలంలోని ధన్‌బాద్ పంచాయతీలో ఉన్న శ్రీ పంఛముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం రోజున ఇటీవల పదవీ విరమణ చేసిన గుబ్బల రామకృష్ణ - మీనాకుమారి దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని వారిని సన్మానించారు. ఆయన ఆయురారోగ్యాలతో కలకాలం సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి సాగర్, గోపు కుమార్, చెరిపల్లి నాగరాజు, శనిగరపు శంకర్, యాకయ్య, లక్ష్మీనారాయణ, బాచి, కన్నీ, వెంకట్‌లు పాల్గొన్నారు.

## ఉపాదిహామీ సిబ్బందికి పే స్కేల్ ఇవ్వాలి

చుంచుపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి పే స్కేల్ ఇవ్వాలని జేఏసీ నాయకులు కోరారు. మంగళశారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఐకేపీ సిబ్బందికి ఇచ్చిన విధంగానే ఉపాధి హామీ సిబ్బందికి కూడా వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల సుధాకర్, రంగా, వెంకటేష్, సత్యనారాయణ, పిల్లి నాగరాజు, సీవో రాందాస్, బాలాజీ పాల్గొన్నారు.

## ఎల్టా, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా), జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి సింగరేణి ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ జిల్లాస్థాయి పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ ప్రకటించారు. ఈ పోటీలను ఎల్టా జిల్లా బాధ్యులు దస్తగిరి, ప్రభాకర్‌లు నిర్వహిస్తారని తెలిపారు. ఎల్టా మండల స్థాయిలో జరిగిన పోటీ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానంలో ఎంపిక కాబడిన విద్యార్థులు మాత్రమే అర్హులని, అట్టి విద్యార్థులను సంబంధించిన పాఠశాల గైడ్ టీచర్లు జిల్లాస్థాయి పరీక్షకు తీసుకొని రావాలన్నారు. సంబంధిత పాఠశాలల హెచ్ఎంలు తప్పనిసరిగా విద్యార్థులను, ఉపాధ్యాయులను పోటీ పరీక్షలకు హాజరయ్యేలా చూడాలన్నారు. జిల్లాస్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు 13వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొనాల్సి ఉంటుందని డీఈవో తెలిపారు.

## రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



ములుగు నియోజకవర్గంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా నియోజకవర్గం నుంచి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో విరామ సమయంలో ములుగు ఎమ్మెల్యే సీతక్కని కలవడం జరిగింది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, కొప్పుల రమేష్, కొండ వెంకన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, మొద్దు శ్రీను, పవన్‌లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని చేగర్శల గ్రామానికి చెందిన మేడిశెట్టి సాయి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు మృతుని కుటుంబ సభ్యులను కలిసి ప్రభుత్వ విఫ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాలు మేరకు రూ.5వేలు నగదు, 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోలుసుల నాగేశ్వరరావు, నరేష్, రామకృష్ణరాజు, కృష్ణరెడ్డి, రాంబాబు, నర్సింహులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎంపీఓ సస్పెన్షన్

పినపాక ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బత్తిని శ్రీనివాసరావును సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శిలు లిఖితపూర్వక వాగ్మూలానుసరించి వారిని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు గురిచేస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ మండల పంచాయతీ అధికారి బత్తిని శ్రీనివాసరావును సస్పెన్షన్ చేస్తున్నటులన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

పినపాక ప్రభాతవార్త:



మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన కదురు కౌసల్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ గుమ్మడి గాంధీ మృతుని కుటుం సభ్యులను కలిసి ప్రభుత్వ విఫ్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాలు మేరకు రూ.5వేలు నగదు, 50 కేజీల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలివేటి సునిల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ అందరి భాధ్యత

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో మంగళవారం జంగేడులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వివిధ వార్డుల బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి వార్డులోని బాలల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బడి మానేసిన పిల్లలు, బాలలపై వేదింపులు, మత్తు పదార్థాలకు బానిసలయ్యే బాలల, పౌష్టికాహార లోపంతో బాధ పడే బాలలు లేని వార్డులుగా ప్రతి వార్డును తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ధార పూలమ్మ, బానోతు రజిత, ఐసీడిఎస్ సూపర్‌వైజర్ సీత, మొహినోద్దిన్, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11న జాతీయ లోక్ అదాలత్

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

ఈనెల 11న జాతీయ లోక్ అదాలత్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించటం జరుగుతుందని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నారాయణబాబు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, ఫ్రీ లిటిగేషన్ కేసులు, బ్యాంకు, ఎలక్ట్రిసిటి, భూతగాదాలకు సంబందించిన కేసులు రాజీ పడదగు కేసులు పరిష్కరించటం జరుగుతుందని అన్నారు. ఈనెల 11న నిర్వహించే లోక్ అధాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎంఎస్‌పి విదార్థి విభాగం కన్వీనర్‌గా అనిల్‌కుమార్

భూపాలపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

మహాజన సోషలిస్టు పార్టీ విధ్యార్థి విభాగం జిల్లా కన్వీనర్‌గా అంబాల అనిల్‌కుమార్‌ను నియమించినట్లు జిల్లా ఇంచార్జీ అంబాల చంద్రమౌళి వెల్లడించారు. సోమవారం పట్టణంలో జిల్లా కో కన్వీనర్ నోముల శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన సమావేశంలో నియామకపు పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, కాల్వ రాజేందర్, దోర్నాల రాజేందర్, మంద తిరుపతి, పాల్గొన్నారు.

# సొసైటీ ద్వారా 5852 టన్నుల ధాన్యం సేకరణ

## - డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** పాల్వంచ సొసైటీ ద్వారా 2022-23 ఖరీఫ్ సీజన్‌కు గాను 5852 టన్నుల ధాన్యం రైతుల వద్ద నుంచి సేకరించడం జరిగిందని పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్‌లో మండలంలోని కారెగట్టు, ప్రభాత్‌నగర్ రెడ్డిగూడెం, సోములగూడెం, సంగం, దంతెలబోర, పాల్వంచ పట్టణంలోని పేట చెరువు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామన్నారు. మొత్తం 207 లారీల ద్వారా 859 మంది రైతులకు గాను రూ.11.95 కోట్ల విలువగల ధాన్యాన్ని కొనుగోలు చేశామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణ, సామా జనార్ధన్‌రెడినడ, చౌగాని పాపారావు, యర్రం శెట్టి మధుసూధన్ రావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, బర్ల వెంకటరమణ, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




## రేవంత్‌రెడ్డి హాత్‌సే హాత్ జోడో యాత్రలో పాల్గొన్న ఎడవల్లి

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:**



ములుగు నియోజకవర్గం వెంకటాపూర్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా మంగళవారం నియోజకవర్గం నుంచి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో పాదయాత్రలో పాల్గొని నడిచారు. రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, ఏలూరి రాజేష్‌కుమార్, కొప్పుల రమేష్, కొండ వెంకెన్న గౌడ్, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, మొద్దు శ్రీను, పవన్‌లు పాల్గొన్నారు.

## జీకేవోసీ ఉద్యోగుల సమస్యలపై మేనేజర్‌ను కలిసిన రజాక్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీ ఉద్యోగుల సమస్యలపై ఓసీ మేనేజర్ కరుణాకర్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కలిసి సమస్యలను విన్నవించారు. ఉద్యోగుల సమస్యలపై, పలు విషయాలపై చర్చించారు. జీకేవోసీ బంద్ అయ్యే అవకాశాలు ఉన్నందున ఉద్యోగులు భయభ్రాంతులవుతున్నారని, ఉద్యోగుల భద్రత కోసం వీకే వోసీ మైన్ వచ్చే దాకా దీనిని మూయకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, పిట్ కార్యదర్శి చెరిపల్లి నాగరాజు, గోపు కుమార్, విప్లవ్‌రెడ్డి, బి.రవి, గణేష్, కలవల శ్రీనివాస్, రవీందర్, రమేష్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రూ.3016 ఆసరా పింఛన్‌తో దివ్యాంగుల ఆత్మగౌరవంగా జీవించడం సాధ్యమేనా.?

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం నిధుల కేటాయింపులో మరోసారి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని మంగళవారం వీజేఏసీ చైర్మన్, టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ తీవ్రంగా ఖండించారు. రూ.2,90,396 వార్షిక బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2,11,685 కోట్లు ప్రతిపాదించిందని, రెవెన్యూ వ్యయంలో 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 5 శాతం నిధులు అంటే రూ.10,584.25 కోట్లు కేటాయించాలని, గత సంవత్సరం రూ.89 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. కానీ ఈ బడ్జెట్‌లో రూ.20 లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని అన్నారు. తీవ్రవైకలనయం కలిగిన వికలాంగులకు, వారి సహాయకులకు ప్రత్యేక అలవెన్సు ఇవ్వాలని 2016 వికలాంగుల చట్టంలో ఉన్నప్పటికీ ఈ బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేదని, రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అంకెలగారడి మాటలతో వికలాంగులను మోసం చేయడానికి కంకణం కట్టుకుందన్నారు. బడ్జెట్ సవరించి వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించనరి పక్షాన రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి సరైన రీతిలో ఓటుతో బుద్ధి చెప్పడానికి సుమారు 20 లక్షల మంది దివ్యాంగులు వారి కుటుంబాలతో కలుపుకొని సుమారు 80 లక్షల ఓట్లతో బుద్ధి చెప్తామని అన్నారు.

## బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో వైద్య శిబిరం

**చంద్రుగొండ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:**



మండలంలోని బెండాలపాడు గొత్తికోయ గ్రామంలో చంద్రుగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి తనూజ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇంటింటికి తిరిగి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలు, గర్భిణీలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. గర్భిణీలకు మందులు వేసుకునే విధానం, సకాలంలో మందులు వేసుకోవాలని సూచించారు. హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, పద్మ, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు రాజేశ్వరి, నాగమణి, విజయకుమారిలు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డుల సమస్యలపై వినతి

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఎంఎస్ నాయకులు కోరారు. చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావును బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎం.ప్రభాకర్‌రావు, జీవీ కృష్ణారెడ్డి, మొగిలి పాక రవి, ఊట్ల గణేష్, క్రాంతి కుమార్, రామారావులు పాల్గొన్నారు.

## మైనార్టీలు సంతోషంగా ఉన్నారు : అన్వర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు మైనార్టీల సంక్షేమానికి 2200 కోట్ల రూపాయలు కటేఆయించడంతో రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు అన్వర్ అన్నారు. దేశవ్యాప్తంగా 25 కోట్ల మైనార్టీలు ఉండగా వారి సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.3700 కోట్లు కేటాయిస్తే సీఎం కేసీఆర్ రూ.2200 కోట్లు కేటాయించి మైనార్టీల మనసులు దోచుకున్నారన్నారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధి సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని, బీఆర్ఎస్ స్థాపనతో దేశవ్యాప్తంగా మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. బడ్జెట్‌లో మైనార్టీలకు ఎక్కువ మొత్తం నిధులు కేటాయించడంపై సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రెవెన్యూ అధికారుల డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:**



జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం డైరీని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆవిష్కరించారు. రెవెన్యూ పరమైన ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనలో నిర్వహించాల్సిన అంశాలపై చకనకటి సమాచారంతో డైరీ రూపొందించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు స్వర్ణలత, రత్నకల్యాణి, ప్రెసిడెంట్ భగవాన్‌రెడ్డి, ట్రెజరర్ రంగా ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ గన్యా, డీఆర్‌వో అశోక్ చక్రవరినత, తహసీల్దార్‌లు, ఆర్ఐలు పాల్గొన్నారు.

## ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్‌లో ఉద్యోగ నియామకాలు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నడుసునతన్న 108 వాహనాల్లో ఈఎంటీ, డ్రైవర్‌గా పనిచేసేందుకు ఆసక్తి ఉన్న వారి కోసం ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి రావాలని ఉమ్మడి జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తలెఇపారు. 20 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు డిప్లొమా ఇన్ ఈఎంటీ చేసిన వారు అర్హులని, మరింత సమాచారం కోసం 9121003246, 7330922279 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అన్ని దానాలకన్నా రక్తదానం మిన్న అని కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.కోటేశ్వరరావు అన్నారు. రక్తదానంలో పాల్గొన్న యువకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల 9వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి వారి జీవిత కాలాన్ని 20 రోజులు పెంచిన వారవుతారని అన్నారు. కొల్లు పద్మ, కాలేజీ ప్రిన్సిపాల్ వీరన్న, అశోక్‌రెడ్డి, విజయ్‌కుమార్, హరికృష్ణ, బ్రహ్మానందరెడ్డి, కే.సత్యనారాయణ, మహేష్, రోహిత్‌లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై వార్డుల వారిగా సమగ్ర సర్వే చేయండి

## -రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం పట్టణ కార్యవర్గ సమావేశం లంకపల్లి విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలో ప్రజల సమస్యలపై స్థానిక సమస్యలపై వార్డుల వారీగా సమగ్ర సర్వే చేసి సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్మించాలని ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో భద్రాచలం పట్టణానికి మరొకసారి అన్యాయం జరిగిందని,




గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన 100 కోట్లు, వరదల కారణంగా ప్రకటించిన 1000 కోట్ల మీద స్పష్టత లేదని అన్నారు. భద్రాచలం పట్టణాన్ని మూడు ముక్కలు చేసే జీవో నెంబర్ 45 ఈ బడ్జెట్ సమావేశంలో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని 39 బూతులలో బూత్ కమిటీల ద్వారా పార్టీని ప్రతిష్టపరిచేందుకు నేటి నుండి బూత్ బూత్‌కు సిపిఐ నినాదంతో కార్యకర్తలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, సిపిఐ నాయకులు బల్ల సాయికుమార్, మారెడ్డి శివాజీ, దారపునేని రమేష్, బత్తుల నరసింహులు, ముప్పా రామలక్ష్మి, హిమాం కాసిం, ఎస్‌వివిస్ నాయుడు, పడిసిరి శ్రీనివాసరావు, విద్యార్థి యువజన సమాఖ్య నాయకులు వంకపాటి తురుపతిరావు, మారెడ్డి గణేష్, డానియల్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎల్‌పి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన న్యాయమూర్తి నీలిమ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జ్యుడిషియనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మంగళవారం ఐఏఎల్ క్యాలెండర్‌ను న్యాయమూర్తి నీలిమ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హై కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, భద్రాచలం న్యాయవాదులు పేరాల నాగరాజు, అవులూరి సత్యనారాయణ, పడిసిరి శ్రీనివాసరావు, కొత్తపల్లి రాంబాబు, వరంగల్ సీనియర్ న్యాయవాదులు, పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో వైద్యశాఖ సూపరింటెండెంట్‌కు వినతి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండలంలోని విద్యావ్యవస్థకి సంబంధించిన పలు హాస్టల్ సముదాయాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కస్తూర్బా, గురుకుల పాఠశాల హాస్టల్లో విద్యానభ్యసిస్తున్న పలువురు విద్యార్థులు ఈ మధ్యకాలంలో విషపూరితమైన జ్వరాలు, జలుబు, దగ్గు లాంటి వ్యాధుల బారిన పడిన నేపధ్యంతో విద్యార్థుల ఆరోగ్యసంరక్షణా దృష్ట్యా తక్షణమే మండల వైద్యా సంబంధిత అధికారుల సర్యవేక్షణలో హాస్టల్స్, పాఠశాలలో తక్షణమే మెడికల్ క్యాంప్స్ నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య స్థితి గతులపై నిత్యం పర్యవేక్షించాలని ఈ సందర్భంగా వైద్యశాఖ సూపరింటెండెంట్‌ని యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రం అందించి కోరారు.




అదేవిధంగా హాస్టల్స్, పాఠశాలలో సానిటైజేషన్ తదితర పరిశుభ్రత విషయాలలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల సంరక్షణకై మరింత చొరవతీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మల హరీష్‌యాదవ్, యువజన కాంగ్రెస్ శ్రేణులు, నవీన్, కిట్టు, కళ్యాణ్, సతీష్, సాయిరెడ్డి, పార్టీ సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు 60 జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

## -మండల కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:



మణుగూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులుచేస్తున్న నిరసన ఆందోళనకు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్‌లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. 60 జీవో ప్రకారం కార్మికులకు వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20 నెలల ఏరియర్స్ ఇచ్చే వరకు కార్మికుల ఆందోళనకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రం, షేక్ లతీఫ్, రాంబాబు, శివ, నాగేశ్వరరావు, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీడీ విద్యుత్ చార్జిలను ఉపసంహరించుకోవాలి

## -మణుగూరు విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7: ఏసీడీ విద్యుత్ చార్జిలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మణుగూరులో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య చారి మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రభుత్వం త్రీఫేజ్‌తో కూడిన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని



అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం లేకుండా చూడాలని, ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని అన్నారు. ధరఖాస్తుదారులందరికి విద్యుత్ మీటర్లు ఇవ్వాలని అన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మి నారాయణ, జంగం మోహన్‌రావు, సర్వర్, అక్కినర్సింహారావు, సోందె కుటంబరావు, బాడిష సతీష్, పాయం లక్ష్మయ్య, వీరయ్య, రమేష్, ఎస్సీ నాయుడు, వెంకటేశ్వర్లు, సీతయ్య, రాములు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీని కలిసిన టీవీపీఎస్ నాయకులు

పాల్వంచ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త: పాల్వంచకు నూతనంగా విచ్చేసిన డీఎస్పీ వెంకటేష్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా టీవీపీఎస్ సభ్యులు కలిసి శాలువతో సన్మానించి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, వీజేఏసీ చైర్మన్ సతీష్ గుండవనేని మాట్లాడుతూ... దివ్యాంగులు వారికున్న అవకాశాలతో వారి ప్రతిభను అటెండర్ నుంచే ఐఏఎస్ దాకా అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతున్నారని వారు వికలాంగులు కాదని, వారు విభిన్న ప్రతిభావంతులుగా వారి సమస్యలను ఉన్నతాధికారులకు ప్రజా ప్రతినిధులకు వివరించి పరిష్కరించడంతో పాటు సమాజంలో అభ్యున్నతికి భాగస్వాములుగా చేయడమే సంఘ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నయీం, ఆల్తాఫ్, జురుబాబు, శ్రీను, నారాయణ పాల్గొన్నారు.



# క్రిష్టసాగర్ అటవీ ప్రాంతంలో వలస ప్రజలకు వైద్యసేవలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండల పరిధిలోని క్రిష్ణసాగర్ అటవీ ప్రాంతంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీ బంజర వైద్యాధికారి డా.స్పందన, జిల్లా సహాయ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వలస ప్రాంత ప్రజలకు వైద్యశిబిరం నిర్వహించి జ్వరం ఉన్న ప్రతి ఒక్కరికి రక్తపూతలు సేకరించారు. వలస ప్రాంత గ్రామంలో ఒకే ఇంటిలో 3 మలేరియా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యిందని, వారికి మలేరియా శాఖ ఆధ్వర్యంలో మాత్రలు మ్రింగిచడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు. వలస గ్రామంలోని మొత్తం ఇండ్లలో



ప్రత్యేక వైద్యసేవలు నిర్వహించారు. ఇంటిలోని క్రిములు, కీటకాలు చనిపోయే అవకాశం ఉన్నదని గ్రామప్రజలకు కీటకాలు క్రిములు ద్వారా వచ్చే వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ వంటి వాటిపై అవగాహన, పరిశుభ్రతపై ఆరోగ్యవిద్యను బోధించారు. స్థానిక వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా కంన్సల్టెంట్ పి.క్రిష్ణయ్య, జేతురాం, లింగ్యానాయక్, హెచ్‌ఈవో రవి, బీ.వీ.రమణామూర్తి, వెంకట్రావు, హెచ్.వీ.సదాల్‌దేవీ, గ్రామస్తులు భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా ర్యాంపు నుండి ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టివేత

- రాత్రి సమయంలో గోదావరి నుండి ఇసుక తోడుతున్న వాహనాలను పట్టుకున్న ఏవీఎస్పీ బృందం

- వాహనాలకు తాళం వేసి రెవెన్యూ సిబ్బందికి అప్పగింత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని రామారావుపేట సొసైటీకి చెందిన రేగుబల్లి గ్రామం వద్ద ఉన్న గోదావరి ఇసుక ర్యాంపు నుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ బృందం సోమవారం అర్ధరాత్రి పట్టుకుని వాహనాలను నిలుపుదల చేశారు. అట్టి నిలుపుదల చేసిన వాహనాల యొక్క తాళాలను తీసుకుని ఆ గ్రామ విఆర్ఏకు అప్పగించారు. ఈ సందర్భంగా ఏవీఎస్పీ నాయకులు మాట్లాడుతూ .. గిరిజన సొసైటీ ముసుగులో బినామీ కాంట్రాక్టర్‌లు విచ్చలవిడిగా ఇష్టానుసారంగా ప్రొక్కిలేన్‌లతో గోదావరి నదిలో ఇసుకను తోడుతూ అక్రమంగా తరలిస్తున్నారని, పర్మిట్ అయిపోయి రెండు నెలలు దాటినా ఇసుక తవ్వకాలు యద్ధేచ్ఛగా జరుగుతున్నాయని వారు ఆరోపించారు. రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తూ అధిక ధరలకు అమ్ముకుని కోట్లు సంపాదిస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఈ అక్రమ తవ్వకంపై స్థానిక రెవెన్యూ అధికారులకు పోలీసు సిబ్బందికి సమాచారం ఇచ్చామని స్థానిక విఆర్ఏకు 5 టిప్పర్‌లు, 3 ప్రొక్కిలేన్‌లు తాళాలు స్వాధీన పరిచామని, అక్రమ ఇసుక రవాణాపై వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి ఇసుక అక్రమ రవాణా గురించి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాష్ట్ర నాయకుడు సోయం కామరాజు, డివిజన్ నాయకుడు నూక సీతయ్య, సోందె మల్లుదొర, కుర్సం రవి, కుర్సం మహేష్, అశోక్, పూరి జగన్నాథ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో ఆయుర్వేద వైద్యశిభిరం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో తెలంగాణ వైద్య ఆరోగ్య ఆయుష్ విభాగం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ (వరంగల్) డా.రవినాయక్ ఆదేశాలతో ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డా.ఉషారాణి, నర్సాపురం ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల వైద్యురాలు జే.జ్యోతిలు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆయుర్వేద ప్రాముఖ్యాన్ని తెలుసుకోవాలని, వివిధ మొక్కల గురించి వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహణ కల్పించారు. బాలికలు ఋతుక్రమ సమస్యలకు చక్కటి వైద్యం ఆయుర్వేదంలో ఉందని, దగ్గు, జలుబు, దురదలు, వివిధ రకాల వైరస్, బ్యాక్టీరియాల వద్ద వచ్చే వ్యాధుల గురించి విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం డి.నాగమణి, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, పారా మెడికల్ సిబ్బంది పందుల వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగొమ్మూరు సబ్‌స్టేషన్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

*సారపాక ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ పంచాయతీలోని తాళ్లగొమ్మూరు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ వారు ఎసీడీ అదనపు ఛార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. వెంటనే దాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పుడు రైతులకు ఎనిమిది గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారు. దానివల్ల వేసంగి పంట వేసిన రైతులు మిర్చి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, కావున రైతులకు 24 గంటలు త్రీఫేస్ ఉచిత కరెంటు వెంటనే సప్లై ఇవ్వాలని డిమాండ్ చేశారు. బూర్గంపహాడ్ మండలంలో చాలా చోట్ల విద్యుత్ స్తంభాల కొరత ఉంది. కనుక డెవలప్మెంట్ చార్జీల పేరుతో వసూలు చేసిన డబ్బులతో వెంటనే ఆ విద్యుత్ స్తంభాలను కొనుగోలు చేసి సత్వరమే ఆ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్య అధికంగా ఉంది. కనుక వచ్చేది వేసవికాలం కావున సత్వరమే పరిష్కారం చెయ్యాలని కోరారు. అలాగే కరెంటు రీడింగులు కూడా సకాలంలో తీయాలని డిమాండ్ చేశారు. సకాలంలో కరెంటు రీడింగ్ తీయకపోవడం వల్ల ఎక్కువ యూనిట్ స్లాబ్ పడి ప్రజలపై ఎక్కువ భారం పడుతుందని చెప్పారు. కావున సకాలంలో కరెంట్ రీడింగ్ తీయాలని తెలియజేశారు. గతంలో మాదిరి దరఖాస్తు పెట్టుకున్న నిరుపేదలకు రూ.125కే కరెంటీ మీటర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సీనియర్ నాయకులు అలవాల సీతారాంరెడ్డి, పాండవుల బిక్షం, ఏఐటిసి అధ్యక్షులు ఎండి.సాజిద్, వంకాయలపాటి నాగేశ్వరరావు, బీమా, పేరం వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రజానాట్యమండలి కాటూరి రాము, కోటమర్తి శ్రీనివాస్, ఎస్‌కే.జలీల్, సాదా లక్ష్మీనారాయణ, ఎస్‌కే.ఇబ్రహీం పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంద మండల ప్రథమ మహాసభ విజయవంతం

-నూతన కార్యదర్శిగా కొండా చరణ్

*చర్ల ప్రభాతవార్త :*



చర్ల మండల కేంద్రంలో శ్రీనివాసకళ్యాణ మండపం కామ్రేడ్ డీవీకే నగర్‌లో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద చర్ల మండల ప్రథమ మహాఆసభను మంగళవారం జరుపుకున్నారు. మహాసభకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన పార్టీకి జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానలు అవలంభిస్తున్నాయని ఆ తప్పుడు విధానాలను ఎండగడుతూ ప్రజాపంద ప్రజల పక్షాన అండగా నిలుస్తున్నదని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చర్ల మండల ప్రథమ మహాసభను జరుపుకుంటున్నామని చర్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంఉటన్న సమస్యలను ఈ మహాసభలో చర్చించి వాటి పరిష్కారానికి పోరాటాలు రూపకల్పన ఈ మహాసభల్లో చేశామని అన్నారు. చర్ల మండల ప్రజలకు ప్రజాపంద పార్టీ అండగా ఉంటుందని ప్రజలు కూడా ఆధరించాలని అన్నారు. 11 మంది సభ్యులతో నూతన మండల కమిటీని ఎంపిక చేశామని, ఎన్నికైన కమిటీ ఏకగ్రీవంగా కొండాచరణ నూతన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ .. నన్ను నమ్మి కార్యదర్శి బాధ్యతలు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని జిల్లా, మండల కమిటీలు తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయనని నిరంతరం పార్టీ అభివృద్ధికై పాటుపడుతూ ప్రజాసమస్యల పరిష్కారంకు కృషి చేస్తానని అన్నారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా నాయకులు మధు, గౌష్, కెచ్చెల కల్పన, సాయి, అరునోదయ, జిల్లా కార్యదర్శి రాంబాబు, మహిళా సంఘం, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

-చైతన్యరథం ద్వారా ప్రచారం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం అని ఆర్టీసీ బస్సులో ప్రయాణాలు చెయ్యడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ ఆర్టీసీ ప్రజారవాణా చైతన్య రథం మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీనగరం వద్ద ప్రజలకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాజాత నిర్వహించారు. భద్రాచలం ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కళాజాతను నిర్వహించారు. ఆర్టీసీలో ప్రయాణం చేయడం వల్ల సురక్షితంగా ప్రయాణించి తమ గమ్యానికి చేరుకోవచ్చునని, కళాజాత ద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్టీసీ సిబ్బంది ఎం.వీ.రావు, నభి, పలువురు కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి వితరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న సీతనగరం గ్రామసమీపంలో తెల్లంవారిగుంపు నందు ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన శ్యామల వెంకటి కుటుంబానికి నర్సాపురంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలక్షేత్రం వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా 50 కేజీల బియ్యం, దుప్పట్లు, దుస్తులు, కూరగాయలు, నిత్యావసర సరుకులను శివనాగస్వామి అందించారు. చిన్నఅరుణాచల భక్తబృందం సహకారంతో బాదిత కుటుంబానికి తమ వంతు సహాయంగా అందిస్తున్నామని ఈ సందర్భంగా శివనాగస్వామి తెలిపారు. ఆలయ సిబ్బంది నవీన్,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉస్తెల విశాక్‌కు సీపీయం ఆధ్వర్యంలో ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ నందు జరిగిన ఉస్తేల విశాక్ 13వ వర్ధంతి సభ సందర్భముగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి స్తూపం దగ్గర ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ చేసారు. చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వర్గ సభ్యులు బండారు శరత్‌బాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిఏన సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. లచిన్న వయసులోనే విశాక్ అకాల మరణం చెందారని ఆయన మరణం సిపిఎం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. పార్టీలో పని చేసేటప్పుడు యువజన సంఘం డివైఎఫ్ఐలో ఉంటూ అతి చిన్న వయసులోనే 40 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారరని అలాగే ఏఎంసీ కాలనీ ఏర్పాటు విషయంలో గాని అభివృద్ధి విషయంలో ఎంతో పాటుపడిరని ఆ ప్రాంతంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా అర్ధర్తారి అపరాత్రి అని కూడా చూడకుండా సహాయ కార్యక్రమాలు చేసేవారని, పట్టణంలో ఆరోగ్యపరంగా ఎవరికి ఏ సహాయం కావాలన్నా వెంటనే స్పందించే వారని అన్నారు. ఆ విధంగా చనిపోయి నేటికి 13 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల గుండెల్లోనే ఉన్నారని, నేడు ఉన్నటువంటి పాలక ప్రభుత్వాలు బడ్జెట్ల పేర్లతో ప్రజల సంపదనంతా కరిగిస్తున్నారని, ప్రజా వ్యతిరేక పరిపాలన కొన సాగిస్తున్నారని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని కులతత్వాన్ని రెచ్చగొడుతూ కాలం గడుపుతున్నదని అదాని విషయంలో ఒకవైపు పార్లమెంటు దద్దరిల్లుతున్న సరే ఈ బీజేపీ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉంటుందని, ప్రజల సంపద మొత్తాని కేవలం కొంతమంది వ్యక్తులకి ధారపోస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వుస్తెల జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వైవి రామారావు, పి.సంతోష్, ఎన్.లీలావతి, డి.లక్ష్మి, యు.జ్యోతి, కుంజ శీను, జీవనజ్యోతి, శాఖా కార్యదర్శులు అల్లాడి సత్యవతి, కాకా రమణ, మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## హోటల్స్,కర్రీ పాయింట్లపై సివిల్ సప్లై అధికారుల దాడులు

మణుగూరు రూరల్,ఫిబ్రవరి, 07 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో సివిల్ సప్లై అధికారులు (డిటి) శ్రీనివాసులు, డిటి, సిఎస్. కె.వెంకటేశ్వర్లు హోటల్స్, కర్రీపాయింట్లపై మంగళవారం ఆకస్మిక దాడులు చేశారు. పట్టణంలోని ద్వారకా హోటల్, జగదాంబ కర్రీపాయింట్, వాయ్కబ్ మొత్తంగా 6 హోటల్స్ లో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. అక్రమంగా గ్యాస్ సిలెండర్లు నిల్వ చేసి బ్లాక్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని అంతేకాకుండా గృహ అవసరాలకు వినియోగించాల్సిన డొమెస్టిక్ సిలెండర్లను కర్రీపాయింట్ లలో,హోటల్స్ ఇష్టారాజ్యంగా వినియోగిస్తూ..పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఆరుగురు హోటల్స్ నిర్వాహకులపై కేసులు నమోదు చేయడమే కాకుండా 12 సిలిండర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. డొమెస్టిక్ సిలెండర్లను వ్యాపార అవసరాలకు వినియోగించరాదని ఫిర్యాదులు ఇస్తే చర్యలు చేపడతామని సివిల్ సప్లై అధికారి శ్రీనివాసులు ప్రభాతవార్తకు తెలిపారు. ఇది ఇలా ఉంటే సివిల్ సప్లై అధికారుల దాడులు జరుగుతాయని ముందస్తూ సమాచారంతో మణుగూరు ప్రధాన రహదారి జనావాసాల నడుమ ఉన్న రెండు గ్యాస్ ఏజెన్సీలు బంద్ చేయడం గమనార్హం.

## అక్రమ అరెస్టులను ఖండించండి

**అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు కొమరం కాంతారావు**

కరకగూడెం,(ప్రభాతవార్త):



మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించతల పెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న కార్మికులను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్రమంగా అరెస్టు చేడాన్ని కరకగూడెం సిఐటియు మండల కమిటీ తీవ్రంగ కండించింది.ఈ సందర్భంగా సిఐటియు నాకులు కొమరం కాంతారావు మాట్లాడుతూ..మిషన్ భగీరథలో జీవో నెంబర్ 11 ప్రకారం జీతాలు చెల్లించాలని.ప్రస్తుతం ఇస్తున్న జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని.అనేక మార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదని వీరికి పిఎఫ్ ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కూడా లేవని,వీరికి కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ ఆదేవిదంగా ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.సిఐటీయు ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విచ్చిన్నం చేయడాన్ని ఆయన ఖండించారు.రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై పరిష్కారం కోరకు మరిన్ని పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**-మణుగూరు డిపో మేనేజర్ టి.స్వామి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:

మణుగూరు ఆర్టీసీ డిపో పరిధిలో పని చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా వ్యవహరించాలని మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి అన్నారు. ఆయన మంగళవారం డ్రైవర్ల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిపోలో పని చేస్తున్న 72 మంది డ్రైవర్లకు వారం రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా మెలగాలనే అంశాలతోపాటు రోడ్డు భద్రత అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సూపరింటెండెంట్లు సత్యనారాయణ, మూర్తి, లూర్దయ్య, పీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశల పల్లకిలో మైనార్టీ నిరుద్యోగ యువత

**-5 యూనిట్లే..103 దరఖాస్తులు**

మణుగూరు రూరల్,ఫిబ్రవరి, 07 (ప్రభాతవార్త):



మైనార్టీ నిరుద్యోగ యువతీ,యువకులకు స్వయం ఉపాధి రుణాలు అందని ద్రాక్షగానే మారుతోంది. సుమారు ఏడేళ్లగా ఎప్పుడెప్పుడూ అని ఎదురు చూస్తున్న మైనార్టీ రుణాల పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మైనార్టీ నిరుద్యోగ యువతీ,యువకుల్లో ఆశలు చిగురించాయి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న వారితో పాటు రోజువారి కూలీలుగా బతుకీడుస్తున్న వారు ఉన్నారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో వ్యాపారం చేసుకుందామనే ఆశ పల్లకిలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపధ్యంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రుణాల కోసం దరఖాస్తులు ఆహ్వాని ంచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో 103మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా.. 5 యూనిట్లే మంజూరు కావడంతో వందల సంఖ్యలో నిరుద్యోగ యువత పోటీ పడ్డారు. ఇందులో రూ.లక్ష యూనిట్స్ 3మాత్రమే కావడం..దీనికి తోడు యూనియన్ బ్యాంక్ సౌకర్యం లేక పోవడంతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన జరిపి యూనిట్ల సంఖ్యను పెంచాలని, అర్హులైన మైనార్టీ యువకులందరికీ స్వయం ఉపాధి రుణాలు అందించాలని వారు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే మణుగూరు మండల కేంద్రంలోని 14 గ్రామ పంచాయితీలకు గాను రెండు యూనిట్లే మంజూరు అయినట్లు సమాచారం.

## రేగా విష్ణు ట్రస్ట్ వాలీబాల్ కిట్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్త కొండాపురం గ్రామంలోని యువతకు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు చేతుల మీదుగా వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.వెంకటరెడ్డి, బోశెట్టి రవిప్రసాద్, బానోతు రమేష్, పొడుతూరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మణుగూరు పట్టణ ఉపాధ్యక్షురాలుగా గద్దం ఝాన్సీ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:



భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ ఉపాధ్యక్షురాలుగా గద్దం ఝాన్సీని నియమించారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షు లు లింగంపల్లి రమేష్ నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో పట్టణ ఉపాధ్యక్షురాలిగా నియమించి నందుకు పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మాదిగ ఐక్య వేదిక వితరణ

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 7:



మండలంలోని సాంబాయిగూడెం గ్రామానికి చెందిన సోంపాక మనోజ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద మంచంపై ఉండటంతో విషయం తెలుసుకున్న మాదిగ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం 50 కేజీల బియ్యం, ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకుల అందజేశారు. మాదిగ ఐక్య వేదిక పినపాక నియోజకవర్గ అధ్యక్షులు రావులపల్లి రాంమూర్తి, నల్లగట్ల రఘు, విక్రమ్, ప్రసాద్, రాజు, నరేష్, వెంకన్న, మల్లయ్య, బ్రహ్మం, కృష్ణ, కిరణ్ తదిత రులు పాల్గొన్నారు.

# జీతాలు ఇమ్మంటే సీఎంను అడగాలంట

**-పనిచేసి వేతనం అడిగితే పోలీసులను పిలిపిస్తారా**

**-ఆందోళన బాటపట్టిన మణుగూరు మున్సిపాలిటీ కార్మికులు**

మణుగూరు రూరల్,ఫిబ్రవరి, 07 (ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు లేవు.20 నెలలుగా ఏరియల్స్ రాక వైద్యం ఖర్చులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం మా జీతాలు మాకు ఇవ్వండి అంటూ కాంట్రాక్ట్ కార్మికులు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. కష్టపని చేసి జీతం అడిగితే ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అడగాలంటూ మున్సిపాలిటీ అధికారులు వెటకారంగా మాట్లాడుతున్నారని..మేము పని చేసి జీతం అడిగితే ఏ నేరం చేశామని పోలీసులను పిలిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన మణుగూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ పెండింగ్‌లో ఉన్న జీతాలు, ఏరియల్స్ రెండు నెలలు సమయం ఇవ్వండి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి తీరా మళ్ళీ మూడు నెలలు ఆగాలంటూ జీతాలు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కార్మికులు వాపోయారు. కొత్తగూడెం,ఇల్లందు,పాల్వంచ మున్సిపాలిటీలలో జీవోను అమలు చేస్తున్నారు. మణుగూరులో ఎందుకు జీవో అమలు చేయడం లేదని.. సిఎంసారు మణుగూరు మున్సిపాలిటీకి ఇవ్వవద్దని చెప్పారా అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీతాలు అడిగితే బడ్జెట్ లేదు,డబ్బులు లేవు అంటున్నారని..మున్సిపాలిటీలో పని అంటే,కనీసం అప్పుకూడా ఎవ్వరు ఇవ్వడం లేదన్నారు. పిల్లల చదువులు, బియ్యం కొనుగోలుకు డబ్బులు లేక చచ్చిపోవాలని పిస్తుందని కంట తడిపెట్టుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జీతాలు,ఏరియల్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ కార్మికులు కోరుతున్నారు. మున్సిపాలిటీ కమిషనర్‌ను వివరణ కోరగా.. నూతనంగా బాధ్యతలు చేపట్టడంతో కొత్త ఆలస్యం అయిన మాట వాస్తవమని మరో మూడు నెలలు సమయం ఇస్తే కార్మికుల సమస్యలు పరిష్కారిమన్నారు.

# అభివృద్ధి మంత్రం.. అసమ్మతి తంత్రం..

**- ఇల్లెందు పుర'పాలక'ంలో అవిశ్వాసం రగడ**

**- కలెక్టర్‌కు వినతి పత్రం అనంతరం యాత్రకు కౌన్సిలర్లు..?**

**- 14 మంది కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్లారనేది పుకారు..!**

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు పురపాలకంలో అభివృద్ధి చేశామంటుంటే.. మరో వైపు అసమ్మతి సెగ రాజుకుంది. చివరకు అవిశ్వాసం వైపు దారి తీసింది. ఇల్లెందు పురపాలక ఎన్నికలు జరిగి మూడేళ్ల పూర్తయ్యాయి. మూడేళ్ల కాలం వరకు మున్సిపల్ ఛైర్మన్‌కు, వైస్ ఛైర్మన్‌కు కొంత కాలం రగడ జరగగా, అప్పటి నుంచే ముసలం మొదలైంది. ఆ తర్వాత పాలకున్ని మార్చాలంటూ అవిశ్వాసం వైపు మొగ్గు మొదలైంది. మొత్తం 24 మంది సభ్యులున్న మున్సిపాలిటీలో అధికార బీఆర్ఎస్ ఏకంగా 19 వార్డులు గెలిచింది. ఆ తర్వాత ఇండిపెండెంట్‌గా గెలిచిన వారిలో ఇద్దరు బీఆర్ఎస్‌లోకి చేరి పోయారు. ఒకరు సీపీఐ నుంచి గెలవగా, మరొకరు న్యూడెమోక్రసీ నుంచి గెలిచారు. మరొకరు మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచారు. అప్పటి నుంచి అధికార పార్టీకి 21 మంది సభ్యుల బలం ఏర్పడింది. మొత్తం 24 మంది వార్డు కౌన్సిలర్లలో సగానికి పైగా మహిళా కౌన్సిలర్లే ఉండటం విశేషం. మహిళా కౌన్సిలర్ల పట్ల ప్రస్తుత ఛైర్మన్ మర్యాధపూర్వకంగా ప్రవర్తించడం లేదన్న ఆరోపణతో మొదలైన రగడ, చిలికి చిలికి గాలివానలా మారి అవిశ్వాసం వైపు అడుగులు పడ్డాయి. 24 మందిలో అవిశ్వాసం వైపు 14 మంది అడుగు వేసి క్యాంపుకు కూడా తరలినట్లు తెలుస్తుంది. మున్సిపల్ ఎన్నికలు జరిగిన సమయంలో మున్సిపల్ ఛైర్మన్ పదవికి పోటీ పడిన ఓ మహిళా ప్రతినిధి భర్తే ఈ అవిశ్వాసానికి అడుగులు వేయించినట్లు గుసగుసలు మొదలయ్యాయి. ఒక్కో కౌన్సిలర్‌కు



రూ.10 లక్షల చొప్పున ఒప్పందం జరిగిందని, మొదట రూ.2 లక్షలు చెల్లించి, మిగతా మొత్తం అవిశ్వాసంలో గెలిచాక చెల్లించే విధంగా ఒప్పందం జరిగిందని ప్రచారం జరుగుతుంది. మరో వైపు ఉన్న కౌన్సిలర్లలో ఒకరిద్దరు తమకు రూ.10 లక్షలు ఇస్తామని ఆశ చూపించి వచ్చినా సున్నితంగా తిరస్కరించామని చెప్పుకొస్తున్నారు. అయితే అవిశ్వాస తీర్మానం లేఖలో మాత్రం కొందరు తెలియకనే సంతకాలు పెట్టామని తెలుపుతున్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత పాలక వర్గం ఛైర్మన్ మాత్రం అభివృద్ధి మంత్రాంగాన్ని పట్టణ ప్రజలకు వివరిస్తున్నారు. ఇల్లెందు మున్సిపాలిటీలో మూడేళ్ల కాలంలోనే ఎన్నడూ లేని అభివృద్ధిని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రి, ఎమ్మెల్సీలు, ముఖ్యమంత్రి, మంత్రుల సహకారాలతో చేయడం వల్లే రాష్ట్రం, దేశంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా గుర్తింపు వస్తుందని వివరిస్తున్నారు. అభివృద్ధి చేస్తుంటే అడ్డగించేందుకు అవిశ్వాసం పేరుతో ముందడుగు వేయడాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు అసమ్మతి కౌన్సిలర్లు మాత్రం తమ వార్డుల్లో జరిగే అభివృద్ధి పనులను తమకు సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా పనిచేస్తుంటే తామెందుకు గెలిచినట్టు అని వ్యాఖ్యానిస్తున్నారు. మహిళా కౌన్సిలర్లు అన్న విషయాన్ని కూడా మరిచి వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మధ్య జరిగిన అసమ్మతి సమసి పోయేందుకు పార్టీ అధిష్టానం వివిధ దఫాలుగా ఇరువర్గాలతో చర్చించారు. కొంత సామరస్యంగా ఉన్నా, నివురుగప్పిన నిప్పులా ఉండి ఈ సారి అకస్మాత్తుగా ఏకంగా అవిశ్వాసంవైపు అడుగు పడింది. ఈ వ్యవహారాన్ని అధికార పార్టీ అధిష్టానం ఇరువర్గాలను బుజ్జగించి అడుగులు వేస్తుందా, లేక అవిశ్వాసం వైపే అడుగులు వేస్తుందా అనే మీమాంసలో పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. మూడేళ్ల పూర్తయిన సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కూడా వచ్చిన వారంతా ఒక్కమారుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పరుగు తీసి ఫిర్యాదు చేశారంటే రాజకీయ రగడ ఎలా ఉందో అర్థం అవుతుంది. పట్టణ ప్రజలకు అభివృద్ధి మంత్రం చెబుతున్నా, అసమ్మతి సెగను చల్లార్చాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉండటంతో నాయకులు తలపట్టుకున్నారు. ఇప్పటికే 14 మంది కౌన్సిలర్లు స్థానికంగా లేకుండా మరో రాష్ట్రానికి క్యాంపులోకి తరలి వెళ్లినట్లు తెలిసింది. ఒకవైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో ఎమ్మెల్యే స్థానికంగా లేని సమయంలో అసమ్మతి వర్గం అవిశ్వాసానికి ఆజ్యం పోశారు. దీనితో నాయకులు ఉరుకులు పరుగుల మీద బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నట్లు వినికిడి. క్యాంపు తరలి వెళ్లినట్లు భావిస్తున్న 14 మంది కౌన్సిలర్ల ఫోన్లు కూడా కలవడం లేదని సమాచారం. ఈ వ్యవహారం ఎటు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే.

## హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయండి

కామేపల్లి, ఫిబ్రవరి 7 ఆ: టీపీసీసీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని ఏఐసీసీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విజయ రమణరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కామేపల్లి మండలం పాత లింగాలలో మంగళవారం యాత్ర విజయవంతం కోరుతూ ఇల్లందు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. పాతయాత్ర



ప్రతి మండలంలోని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిదులు వేలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. యాత్ర



రూట్ మ్యాప్‌ను వివరించారు. ఈ నెల 10న కామేపల్లి మండల పరిధిలోని పొన్నెకల్, బర్లగూడెం గ్రామాల నుంచి ఆరంభమై ఇల్లందు నియోజకవర్గ కేంద్రంకు చేరుతుందని, సాయంత్రం ఇల్లందులో భారీ బహిరంగ సభ జ ం ు గ ు త ు ం ద ు ని తెలిపారు. పాదయాత్రకు, ఇల్లందులో జరిగే సభకు విజయవంతం కొరకు కలిసి కట్టుగా అరమరికలు లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, ఖమ్మం డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండలాల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ధనియాకుల రామారావు, కంబాల ముసలయ్య, పులి సైదులు, దొడ్డ డేనియల్, దేవా నాయక్, పీసీసీఎస్ ఛైర్మన్ లక్కినేని సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, ఇల్లందు టౌన్ మాజీ అధ్యక్షులు ఎస్‌కె జానీ , ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, డాక్టర్ భూక్యా రామచంద్రునాయక్, డాక్టర్ జి.రవిబాబు, భూక్యాదళ్‌సింగ్‌నాయక్, అరెం పాపారావు, అజ్మీరా శంకర్‌నాయక్, జీవీ నాగమణి, ఏ బ్లాక్ అధ్యక్షులు జలీల్, బీ బ్లాక్ అధ్యక్షులు స్వామాట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురవనేని వెంకటరెడ్డి, వెంకట్‌లాల్, పీసీసీ డెలిగేట్ వడ్డే నారాయణరావు, టీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు, అన్ని మండలాల నాయకులు, అన్ని గ్రామాల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## నేడు గ్రామీణ కబడ్డీ క్రీడాకారుల ఎంపిక

ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణా రూరల్ గేమ్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో బుధవారం జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు. స్థానిక సీఆర్ క్లబ్ మైదానంలో ఎంపిక పోటీల్లో బాల, బాలికలు అండర్ 14, అండ్ 17 రూరల్ గేమ్ కబడ్డీ అసోసియేషన్ ఎంపికలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ బి.హరినాయక్ తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పాస్‌పోర్టు ఫోటో సైజ్ ఫోటో, ఆధార్‌కార్డు తీసుకొని మైదానంలో పాల్గొనాలని తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 8897640019ను సంప్రదించాలని తెలిపారు.

### కిడ్నీ బాధితునికి రూ.2.50 లక్షల ఎల్‌వోసీ చెక్ అందజేత



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ సంపత్‌నగర్ గ్రామానికి చెందిన కుంపటి బాలరాజు కిడ్నీలతో బాధపడుతుండటంతో ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆ కుటుంబానికి మంగళవారం రూ.2.50 లక్షల ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. హైదరాబాద్‌లోని తన క్వార్టర్లో బాలరాజు కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంభంపాటి చంద్రశేఖర్, బీఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రచార కార్యదర్శి ఇస్లావత్ బాలు, కుడితేటి రమేష్‌లు పాల్గొన్నారు.

### కామేపల్లి పీహెచ్‌సీ భవనాలను పరిశీలించిన పిఆర్ డిఇ



కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలను పంచాయితీరాజ్ డీఈ, ఏఈలు మంగళవారం పరిశీలించారు. మరమ్మత్తు పనులు చేపట్టేందుకుగాను వైద్యశాలలోని భవనాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, హెచ్ఈవో బి.దూప్‌సింగ్, డీపీఎంవో బి.కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో మెరిసిన తరుణ్

కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థి లకావత్ తరుణ్ జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభను కనపరచి ఆదర్శంగా నిలిచారు. జేఈఈ మెయిన్స్ 2023లో 93.03 శాతం సాధించాడు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్‌లో తరుణ్ పాల్గొని గొప్ప ప్రతిభను కనపరచి జాతీయస్థాయిలో 83.03శాతం స్కోర్ సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ విద్యాసాగర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తరుణ్‌ను మంగళవారం అభినందించారు. ప్రతిభను ప్రశంసించారు. తెలివిగల విద్యార్థులు గణనీయ సంఖ్యలో కళాశాలలో చేరి విద్యాభ్యాసం చేసినట్లయితే అద్భుత రీతిలో ఫలితాలు సాధించగలరని కళాశాల సిబ్బంది ఆశాభావంను వ్యక్తం చేశారు. కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రాజేశ్వరిని, భౌతిక శాస్త్ర అధ్యాపకులు లాలయ్యని, రసాయన శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్‌ని ప్రిన్సిపల్ ప్రశంసించారు.

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

*దమ్మపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*



మంగళవారం విడుదల కాబడిన జెఇఇ మెయిన్ 2023 ఫలితాల్లో దమ్మపేట గిరిజన గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నూతకాని శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మా విద్యార్థులు తేజావత్ గణేష్ 92.3తో అత్యధిక పర్సంటైల్ సాధించగా ఇస్లావత్ వేణు 88, సంగీత్ కుమార్ 78 సాధించినట్లు తెలిపారు. వీరికి టాప్ టెన్‌లో గల ఎన్ఐటి, ట్రిపుల్ ఐటిలలో సీట్లు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వీరితో పాటు ఈ సంవత్సరం ఫలితాలలో కేవలం మొదటి సెషన్‌లోనే మొత్తం 19 మంది విద్యార్థులు జెఇఇ మెయిన్‌కు క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తూ ఇంతటి విజయానికి కృషి చేసిన సబ్జెక్ట్ అధ్యాపకులకు, సహకరించిన గురుకులం అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సమస్యలపై తహశీల్దార్ కార్యాలయంలో వినతి



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గుర్రాలచెరువు గ్రామ మహిళలు స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం జరిపి ఆర్ఐ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన వందలాది మంది ఎస్సీ, బిసి మహిళలు ఆవేదన వెలిబుచ్చారు. ఇదిలా ఉండగా సోమవారం గ్రామ సమస్యలపై నేరుగా మహిళలు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన నేపథ్యంలో స్పందించిన కలెక్టర్ అశ్వారావుపేటకు అదికారులను పంపించారు. ఈక్రమంలో డిఎండబ్ల్యూఓ సంజీవరావు గ్రామ మహిళలతో చర్చలు జరిపారు. వారం రోజుల్లో గుర్రాలచెరువు పరిధిలో ప్రభుత్వ భూములను గుర్తించి ఇళ్ళ స్థలాలు కేటాయిస్తామని, రేషన్ షాప్ వెంటనే ఏర్పాటు చేయడానికి ఆదేశాలు పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు కాంతమ్మ, పుష్ప, సునీత, లక్ష్మి, సంధ్య, గ్రామ పెద్దలు సతీష్, శ్రీను,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు ధన్యవాదాలు తెలిపిన ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట మండలానికి సిసి రోడ్లకు నిధులు మంజూరి చేపించిన నేపథ్యంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి హర్షం వ్యక్తం చేశారు. మండలంలో మొత్తం 29 సిసి రోడ్లకు గాను రూ.2.19కోట్లు కేటాయించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మన మండలంలో సిసి రోడ్లు మంజూరి అవుతున్నాయని అన్నారు. త్వరలో వీటి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని పేరొ ్కన్నారు.

## మెచ్చా చొరవతో సిసి రోడ్లకై రూ.16కోట్ల నిధులు మంజూరు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*



స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రత్యేక చొరవతో అశ్వారావుపేట నియోజకవర్గానికి నూతన సిసి రోడ్ల నిర్మాణనానికి గాను రూ.16కోట్ల నిధులు మంజూరి కాబడ్డాయి. ఇప్పటికే ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గంలో దాదాపు రూ.14కోట్లతో సిసి రోడ్డు పనులు జరుగగా మరలా ఎన్ఆర్ఇజిఎస్ 2022-23 ద్వారా మరో రూ.16కోట్ల నిధులు మంజూరి కాబడ్డాయి.

## కుటుంబంలో భార్యస్థానం గొప్పది



*మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:*

ప్రతికుటుంబంలో భార్యస్థానం ఎంతో గొప్పదని కస్తూర్బాగాంధీ విద్యాలయ జిల్లా అధికారి జి.విజయకుమారి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు శనిగపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రమణభాయి అంబేద్కర్ 124వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..భార్యస్థానం ఎంత గొప్పదో రమణభాయి అంభేద్కర్ జీవితం ద్వారా తెలుస్తుందని ఆనాడు ఆమె ప్రొత్సహంతోనే బాబాసాహెబ్ అంబేద్కర్ అనే వజ్రాన్ని ఈ దేశానికి ఇచ్చారని గుర్తుచేశారు. అంభేద్కర్‌లాంటి ప్రపంచ మేధావిలలో ఒకరని మనకే అందించిన మహత్యాగశీలి రమణభాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాద్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాద్యాయులు ఎండి.రంజాన్‌అలీ, మురళీధర్‌స్వామి, ఉపాద్యాయులు అనిత, సువర్ణ, కవిత, జ్యోతి, సంధ్య, అజీమ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ నియమాలు వెంటనే రద్దుచేయాలి



*మహబూబాబాద్,నెహ్రూసెంటర్, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:*

కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన అటవీసంరక్షణ నియమాలను వెంటనే రద్దుచేయాలని అఖిలభారత రైతుకులీ సంఘం, అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఆదివాసీలను అడవి నుండి ఖాళీ చేయాలని ప్రభుత్వ అధికారులు జారీ చేసిన ఆదేశాలను వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతంలో అమలవుతున్న 170పిసా చట్టం, అటవీ హక్కుల లాంటి చాట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పోరేట్ శక్తులకు అనుగుణమైన చట్టాలను తీసుకరావడానికి కేంద్రభడ్జెట్‌లో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని వాటిని వెంటనే వెనక్కితీసుకోవాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎస్ కె బాబన్న, గుణగంటి రాజన్న, పైండ్ల యాకయ్య, ఎస్ కె తాజ్‌పాషా, సంద వెంకన్న, జంగిలి సోమనర్సయ్య, కొలిపాక ఐలయ్య, చిల్ల ఉప్పలయ్య, నల్ల సుధాకర్, సామిరెడ ఉన్నారు.

## 13న జాతీయ రహదారి దిగ్బదం

మహబూబాబాద్,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ



చేస్తామని చెప్పి నేటికి ఎనిమిది సంవత్సరాలు అయినా అమలు చేయడంలేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్రకార్యదర్శి దుపెల్లి అనిల్‌మాదిగ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఒసి క్లబ్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న సంఘ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు తలపెట్టిన హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారి దిగ్భందాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్, కందిపాటి బిక్షపతి, దాసరి సంజీవ, తుడుం లక్ష్మయ్య, సంగపొంగు శ్రీనివాస్, గుర్రాల ఉపేందర్, సురుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల శిక్షణా తరగతులకు రండి



*దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

ఈ నెల 11,12 తేదీలలో రెండు రోజుల పాటు భద్రాద్రి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులకు మండలస్థాయి, డివిజనల్ స్థాయి, జోనల్ స్థాయి పాత్రికేయ మిత్రులు పాల్గొని జయప్రదం చేయాలని భద్రాద్రి జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టిజెయఫ్) అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు ఓ సమావేశంలో పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ఉన్న జిల్లా కమిటి సభ్యులు ఆయా మండలాలలో ఉన్న పాత్రికేయులకు సమాచారం అందజేసి శిక్షణా శిభిరాన్ని విజయవంతం చేయించేలా కృషి చేయాలన్నారు. దానిలో భాగంగానే స్థానికంగా ఉన్న జిల్లా ఉపాధ్యక్షులు గంగాధర శ్రీనివాస్‌కు ఈ మేరకు సమాచారం అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల యూనియన్ లతో సంబందం లేకుండా ఏ యూనియన్ కు చెందిన వారైనా ఈ శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. ముఖ్యంగా ఈ తరగతులలో మెలకువలు తెలిపేందుకు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ప్రొఫెసర్ గంటా చక్రపాణి, ఇతర సీనియర్ జర్నలిస్ట్ ప్రొఫెసర్లు పాల్గొంటారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం,వృత్తి నైపుణ్యం పై అవగాహన, సమాజంలో జర్నలిస్టుల పాత్ర వంటి ప్రముఖ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారని అన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పుకోబడుతున్న నేటి జర్నలిజంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య గల వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకంగా పనిచేస్తుందన్న నేపథ్యంలో శిక్షణా తరగతుల ప్రాముక్యత సంతరించుకుందన్నారు. కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి మహిళా కళాశాల ఆవరణలో నిర్వహించనున్న శిక్షణా తరగతులకు జిల్లా నలుమూలలనుండి అధిక సంఖ్యలో జర్నలిస్టులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## వగ్గెల పూజకు జాతర ఆహ్వాన పత్రిక అందజేత



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ మేల్‌మర వర్తూర్ ఆదిపరాశక్తి విజయ భవాని అమ్మవారి జాతర వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు వగ్గెల పూజకు కమిటీ సభ్యులు మంగళవారం అందజేశారు. జతర వేడుకలు వైభవంగా జరుగుతున్నాయని, గురువారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలుపుతూ ఆమెకు ఆహ్వాన పత్రికను సురేష్ నాయుడు అందజేశారు.

## సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ టాప్

*నిడమనూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త*

రాష్ట్ర ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలను అమలు చేస్తూ మహిళల సాధికారత కోసం కృషి చేస్తున్నారని అదే విధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపాడని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలాజి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 114 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడపడుచుల వివాహానికి వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, జడ్పీటీసి నందికొండ రామేశ్వరి విరిగినేని అంజయ్య, తాటి సత్యపాల్, మార్కెట్ క చంద్రారెడ్డి, చేకూరి హనుమంతరావు, వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకటరెడ్డి, బొల్లం రవి, నల్లబోతు వెంకటేశ్వర్లు, భిక్షానాయక్, తహసీల్దార్ ప్రమీల పాల్గొన్నారు.




# త్రిశంకు స్వర్గంలో సర్పంచ్‌లు

## -పంచాయతీలకు చేరని పైకం

## -ఆందోళన చెందుతున్న సర్పంచ్‌లు

*కారేపల్లి, ప్రభాతవార్త, పి(బ్రవరి 7*

పంచాయతీలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులు సర ్పంచ్‌లపై వత్తిడి చేసిన క్రమంలో తప్పని సరి పరిస్తితులలో సర్పంచ్‌లు అప్పులు తీసుకవచ్చి పంచాయతీ పనులు నిర్వహించారు. పనులు పూర్తిచేయాలని రేసు గుర్రాల్లా పరిగెత్తించిన అధికారులు ప్రస్తుతం నిమ్మకుండటంతో సర్పంచ్‌ల దుస్తితి కుడితో పడ్డ ఎలకలా మారిందని చెప్పవచ్చు. గత 8 నెలలుగా గ్రామ పంచాయతీలకు సంబందించి పైకం జమ కాకపోవడంతో పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారింది. మండలంలోని 41 పంచాయతీల్లో అనేక పంచాయతీలలో మల్టీవర్కర్లు, పంచాయతీ సిబ్బంది వేతనాలు అందకపోవడంతో తమ విధులు నిర్వహించటం కష్టతరంగా మారింది. దీంతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయి. పారిశుధ్యం ఇతర పనులకు తీవ్ర ఆటంకంగా మారింది. వివిధ పనుల కోసం అప్పులు తీసుకవచ్చి పనులు



పూర్తి చేసిన సర్పంచ్‌ల పరిస్తితి నేడు త్రిశంకు స్వర్గంలా మారింది. గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు శరవేగంగా జరగాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసిన క్రమంలో మండల అధికారులు పంచాయతీలలో అభివృద్ధి పనులు నిరాటంకంగా కొనసాగాలని పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌లపై వత్తిడి తెచ్చినక్రమంలో ఆయా పంచాయతీలలో సర్పంచ్‌లు నానా తంటాలు పడి అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేసారు. అయితే బిల్లులు చెల్లింపులలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో సర్పంచ్‌ల బాధలు వర్ణనాతీతం. ఇటీవల బిల్లులకు సంబందించి సింగరేణి మండలంలో 41 పంచాయతీలలో సుమారు రూ. 80లక్షలకు పైగా బిల్లులు తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

.సింగరేణి మండలంలో దాదాపు అన్ని పంచాయతీలలో అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా పంచాయతీల సర్పంచ్‌లు పనులు పూర్తి చేయాలనే అధికారుల వత్తిడితో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసారు. పనులకు సంబంధించి బిల్లుల కోసం 3 నెలల క్రితం ట్రెజరీకి పంపారు. అయితే ఇటీవల వారం రోజుల క్రితం నుండి బిల్లులకు సంబంధించి ఆయా పంచాయతీల సర్పంచ్‌లకు రిజెక్ట్ అవుతున్నట్లు సమాచారం అందింది, దీంతో పనులు పూర్తి చేయడానికి ఇతరుల వద్ద నుండి అప్పులుచేసిన సర్పంచ్‌ల పరిస్_తి ఆగమ్య గోచరంగా మారింది. మరల ఆ బిల్లులను చెల్లింపుల కోసం పంపిస్తే ఎన్ని నెలలు పడుతుందో తెలియని పరిసి _తి నెలకొంది. పనులు పూర్తిచేయాలని అధికారులు ఆయా పంచాయతీలపై తీసుకొచ్చిన వత్తిడి బిల్లుల చెల్లింపు విషయలో ఎందుకు శ్రద్ద చూపడంలేదని పలువురు సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు సర్పంచ్‌ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పూర్తి అయిన బిల్లులకు సంబందించి సకాలంలో చెల్లింపులు జరిగేలా జిలా ్ల అధికారులు చర్యలు తీసుకోవాలని సర ్పంచ్‌లు కోరుతున్నారు.

## పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్

*వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:*

మార్చి2023లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయబోయే విద్యార్థిని, విద్యార్థులు యొక్క ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ కోసం వైరా మండలంలో మూడు టీమ్‌లు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరికపాడు ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు,



రెబ్బవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శివనారాయణ, గొల్లపూడి పాఠశాల పి.వీరభద్రరావులు, ముగ్గురు టీమ్ లీడర్‌లుగా వ్యవహరిసూనత మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉన్నటువంటి పదో తరగతి విద్యార్థిని, విద్యార్థుల యొక్క ఇంటర్నల్ మార్క్స్ నోట్స్ పరిశీలించారు. మంగళవారం ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్‌లో భాగంగా చావా శ్రీనివాసరావు టీమ్ న్యూలిటిల్ ఫ్లవర్ స్కూల్ వైరా నందు వెరిఫపికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నర్సింహారావు, షాజీమ్యాథ్యూ పాల్గొన్నారు.

# మల్లు అనంతరాములుకి నివాళులు అర్పించిన రాందాస్‌నాయక్

*వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:*

మాజీ పార్లమెంటు సభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు మల్లు అనంతరాములు 33వ వర్ధంతి సందరర్భంగా వారి స్వగ్రామం స్నానాల లక్ష్మీపురం వారి సమాధి వద్ద వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్‌నాయక్ నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడినడ, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్యచౌదరి, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆది ఆనందరావు, హరీష్,వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఖమ్మం ఏడీఏ శ్రీనివాసరావు

## సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహన

*కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు కామేపల్లి మండలం లింగాల రెవిన్యూ పరిధిలో వరి, మొక్కజొన్న, మిర్చి పంటలను క్షేత్రస్థాయిలోమంగళవారం సందర్శించి రైతులకు సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై పలు సూచనలు చేశారు.యాసంగి పంట కాలంలో దప్పాలుగా ఎరువుల వాడకం మీద రైతులకు అవగాహన కలిగించారు.నత్రజని ఎరువును విడతల వారీగా వేయడం పోషక యాజమాన్యంలో ఒక కీలకపాత్ర వహిస్తుందని, దపదపాలుగా పంట పెరిగే దశలను అనుసరించి వేయడం ఉత్పత్తిదాయకమని, లాభదాయకమని అంతే కాకుండా పర్యావరణ రహితంగా ఉంటుందని తెలిపారు.సిఫారసు చేసిన నత్రజని మోతాదును రెండు లేక అంతకన్నా ఎక్కువ దఫాలుగా పంటకు అందించడం వలన మొక్కకు మెరుగైన పోషణ లభిస్తుందని వివరించారు.ఈ రకంగా నత్రజని ఎరువు వేయడం వల్ల పోషకాలు నష్టపోకుండా ఉండడమే కాకుండా మంచి దిగుబడులు రావడానికి దోహదం అవుతుందని అన్నారు.

నేల స్వభావం, శీతోష్ణస్థితి సాగు పద్ధతులను బట్టి నత్రజని ఎరువులు నష్టానికి గురైతుందని కాబట్టి గమనించుకొని వాయిదాల పద్ధతిలో మొక్కకు నత్రజని అందించడం వలన మొక్కలు నత్రజనిని చురుకుగా సమర్ధవంతంగా వినియోగించుకుంటాయని, విడతల వారీగా యూరియా వేయ్యడం వలన పురుగులు తెగుళ్ళ తాకిడిని తగ్గిస్తుందని, దఫాలుగా వినియోగించడం వలన దిగుబడులు పెరుగుతాయని మొత్తంగా ఎరువులపై ఖర్చును పొదుపు చేసుకోవచ్చని రైతులకు స్వయంగా క్షేత్ర సందర్శనల్లో మొక్కజొన్న పైరు యూరియా దఫాలుగా వేసే కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి, కొత్త లింగాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణాణధికారి కె.ప్రతిభ ,రైతులు చెరుకుమళ్ళ బుచ్చయ్య, దేశగాని వైకుంఠం, కొనకంచి నాగేశ్వరరావు, తుమ్మలపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ




*కారేపల్లి, ప్రభాతవార్త, పి(బ్రవరి 7*

కారేపల్లిలో గల జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం ఎంసెట్ కోచింగ్ బుక్స్‌ను విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దాతలు పర్సా పట్టాబిరామారావు విజయలక్ష్మి దంపతులు రూ. 17వేలు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు రూ. 4వేలు కారేపల్లి జూనియర్ కళాశాలలో టైపిస్టుగా పనిచేస్తున్న పద్మావతి రూ. 5వేల మెటీరియల్ కోసం విరాళం ఇచ్చారన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా నడుచుకుని భవిష్యత్‌లో ఉన్నత స్తానం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, దుర్గా ప్రసాద్, మల్లిక, పార్ధసారధి, వనిత, లక్ష్మీనారాయణ, రాంబాబు, విజయేందర్, లైబ్రేరియన్ మోహన్, యాకయ్య, బాబూరావు, కవిత, కృష్ణవేణి, రజని, పాషా, సుధీర్, సతీష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నగదు వితరణ



*కారేపల్లి, ప్రభాతవార్త, పి(బ్రవరి 7*

కారేపల్లికి చెందిన పెద్దమ్మ పుల్లయ్యను మంగళవారం సింగరేణి మండలం కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర టోనీ రూ. 5వేల నగదు అందజేసారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజుద్దీన్ పాల్గొన్నారు.

## అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫి(బ్రవరి 7*

అంధత్వ నివారణ కోసమే ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు, మాణిక్యారం సర్పంచ్ భూక్యా రంగారావు అన్నారు సింగరేణి మండలం మాణిక్యారంలో గల రైతువేదికలో మంగళవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఎదుర్కొంటున్న ఎంతో మందికి ఈ శిబిరం ఉపయోగపడుతుందన్నారు మాణిక్యారం పంచాయతీలో 5 రోజుల పాటు వైద్యశిబిరం నిర ్వహిస్తారన్నారు కంటి ఆపరేషన్ అవసరమైనవారికి జిల్లా కేంద్రంలో శస్త్ర చికిత్స నిర్వహిస్తారని ,ఉచితంగా కళ్లద్దా ులు మందులు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడపా పుల్లారావు, దమ్మాలపాటి ప్రసాద్, కడియాల రాజు, ఈదర కోటేశ్వరరావు, గణపతి అప్పారావు, భిక్షం, నాగయ్యా, శ్రీను, నీల, రాంబాబు, కిరణ్, రమేష్, మధు, భూక్యా ప్రసాద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.




## నిర్మించారు.. నిర్లక్ష్యంగా వదిలారు...



### ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో రూ. 10 లక్షల నిధులతో ప్రజలకు మంచినీరు స్వచ్ఛమైన నీరు అందించేందుకు ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు నిర్మించారు. సాంకేతికపరంగా నీరు ట్యాంక్‌లోకి ఎక్కనందున మర్లపాడు చివరి కుటుంబాల వారికి మంచినీరు అందనందున కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను అధికారులకు, పాలకవర్గంకు తెలియపరిచినా కూడా ఫలితం లేకుండా ఉంది. దీని వలన స్థానికులు సమీపంలోని నేలబావిపై విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేసుకొని తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. అదే విధంగా వెన్నవల్లి ఎస్సీ కాలనీలో ఉన్న ట్యాంక్ కూడా నీరు సరఫరా కానందున స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. మండల పరిధిలోని చివరి గ్రామాల మంచినీటి ట్యాంక్‌లకు చాలీచాలని నీరు న ర ఘ రా అ వ్ర తా ు న్నందు న ఎ ా రి స్థా ం ు లో నీరు అందడం లేదని స్థానికులు చెబుతు న్నారు. సమీప గ్రామాల వద్ద మరమ్మత్తులు ఉన్నందున, సిబ్బంది సమ్మెలో ఉన్నందున మరమ్మత్తులు చేసి పూర్తి స్థాయిలో నీరు అందిస్తామని మిషన్ భగీరథ జెఈ నితిన్ తెలిపారు.

## సురక్షత ప్రయాణానికి ఆర్టీసీను అదరించండి

### డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి

పెనుబల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

ప్రయాణీకులు సురక్షిత ప్రయాణం కొరకు ఆర్టిసి బస్సులలో ప్రయాణీస్తూ, ఆర్టీసీను ఆదరించాలని సత్తుపల్లి ఆర్టిసి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ సెక్రటరి జొన్నలగడ్డ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన ప్రజల వద్దకు ఆర్టిసి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆర్టిసి సంస్థ ప్రజలకు అనేక రాయితీలను అందిస్తుందని, ఉచిత బస్‌పాస్‌లు, 1 నుండి 10వ తరగతి చదివే బాలికలు 18 సంవత్సరాలలోపు వారికి, 1 నుండి 7వ తరగతి చదివే బాలురు 12 సంవత్సరాలలోపు వారికి, అదే విధంగా దివ్యాంగులకు 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లు, వీటితో పాటు డయాలసిస్ పేషెంట్లకు ఉచిత బస్‌పాస్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా సురక్షిత ప్రయాణం కొరకు ఆర్టిసి బస్సులలో ప్రయాణం చేయాలని కోరారు. సత్తుపల్లి నుంచి తిరుపతికి ప్రతి రోజు గం. 3.00లకు సూపర్ లగ్జరీ బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. వారం రోజులు ముందుగా రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకున్న వారికి రూ. 300/-లు అదనంగా చెల్లించినట్లయితే దర్శనం టిక్కెట్లు కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనెబోయిన నాగేశ్వరరావు, పత్రా కోటయ్య, ఆర్. శ్రీనివాసరావు, ఎం. నాగయ్య, పత్రా లక్ష్మి, ఆర్టిసి సిబ్బంది కిన్నెర ఆనందరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీలతో కలిసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:

ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరిని పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, వద్దిరాజు రవి చంద్రలతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లాలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా వేంసూరు, కల్లూరు మండలాల్లో ఎగ్జిట్ లేదని దీందో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. గతంలో ఈ సమస్యపై పలు మార్లు విన్నవించామని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై కేంద్ర, రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరి స్పందించి అక్కడిక్కడే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తల్లాడ మడలం పినపాక స్టేజ్ వద్ద నుంచి తల్లాడ మండల కేంద్రం వరకు వీఎంబంజర నుంచి మండపాలపాడు (లంకపల్లి), కిష్టారం నుంచి సత్తుపల్లి, సత్తుపల్లి నుంచి బేతుపల్లి మీదుగా గంగారం వరకు ఫోర్ లైనన కల్లూరు పట్టణ పరిధిలో ఫోర్ లైన్ ఉండగా, సిక్స్ లైన్ రహదారులుగా విస్తరించాలని కోరారు. సత్తుపల్లి శివారు తాళ్లమడ గ్రామ మధ్యలో తమ్మిలేరు వాగుపై బ్రిడ్జిపై ప్రమాదాలు ఎక్కువుగా జరుగుతుంటాయని ఇక్కడ అలైన్ మెంట్ మార్చి స్ట్రైట్‌గా ఫోర్ లైన్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఇటీవల నూతనంగా ప్రారంభించుకున్న సమీకృత ఖమ్మం కలెక్టరేట్ భవనం పక్క నుంచి నాగపూర్ టూ అమరావతి హైవే వెళ్తుందని, ఖమ్మం నగరాన్ని రెండుగా చీల్చడంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ప్రస్తుతం ఉన్న అలైన్‌మెంట్‌ను మార్చాలని వినతిపత్రం ద్వారా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీపీలు, ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు.



## పాఠశాలకు ఎంపీ బండి పార్థసారథిరెడ్డి రూ. 50 వేలు విరాళం

సత్తుపల్లి, ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

పట్టణంలోని పాత సెంటర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఓల్డ్ యూపిఎస్) అభివృద్ధికి ప్రముఖ విద్యావేత్త, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్,తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, ఎంపీ బండి పార్థసారథిరెడ్డి రూ. 50 వేలు విరాళాన్ని అందజేయగా, అట్టి చెక్కును టీఆర్ఎస్ నాయకులు చేతుల మీదుగా మంగళవారం పాఠశాల యాజమాన్యానికి అందజేయడం జరిగింది. ఇటీవల ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహావిష్కణ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ బండి పార్థసారథిరెడ్డి పాఠశాల అభివృద్ధికి రూ. 50 వేలు ప్రకటించగా, అట్టి చెక్కును బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరుకుళ్ల శ్రీను, అమరవరపు కృష్ణారావు, మందపాటి రవీంధర్‌ల చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తులూరి ప్రసాద్, పాఠశాల యాజమాన్యం కమిటీ వైస్ చైర్మన్ షేక్ ముబీనలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చిత్తులూరి ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు, ఎంపి బండి పార్థరస్థారథిరెడ్డిలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.




## శ్రీనివాసరావు అకాల మృతిపట్ల సండ్ర సంతాపం

కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త



మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన వల్లభనేని శ్రీనివాసరావు (50) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మృతుని తండ్రి, సీనియర్ నాయకులు వల్లభనేని భాస్కర్‌రావు, సోదరుడు మధులతో చరవాణి ద్వారా మాట్లాడి ఓదార్చారు. శ్రీనివాసరావు మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, డీసీసీబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు



కల్లూరు, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొర్లగూడెం ఆరోగ్య ఉపకేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 15 మంది గర్భిణీలకు బిపి, షుగర్, రక్తశాతం పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు చేయించుకోవాలని, గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, నార్మల్ డెలివరి వలన కలిగే ప్రయోజనాలు తెలియపరించారు. గర్భిణీ స్త్రీలు అందరు విధిగా కేసీఆర్ కిట్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేవతి, పబ్లిక్ హెల్త్ నర్స్ విజయశ్రీ, ఎఎన్ఎం అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



సత్తుపల్లి, ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

బీసీల హక్కుల సాధన కోసం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ సంఘం ముఖ్యనాయకులు పలువురు ఢిల్లీకి బయలు దేరి వెళ్లడం జరిగింది. హైదరాబాదు రాజీవ్ గాంధీ విమానాశ్రయం నుంచి పెద్ద ఎత్తున ఢిల్లీకి బయలు దేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లింగబోయిన పుల్లారావు, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, ఉమ్మడి ఖమ్మంజిల్లా కార్యదర్శి పెరం నాగబాబు యాదవ్, యువజన సంఘం ఖమ్మం జిల్లా నాయకులు రుద్రాక్షల మహేష్, పులుసు అశోక్ తదితరులున్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కందాళ

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డివెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు 14 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్బంగా జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలను ఇవ్వాలని కోరుతూ ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి వినతిపత్రం అందచేసారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉందని ఆయన చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ స్దలాలను గురి ్తంచి జర్నలిస్టులు అందరకి ఇళ్ళ స్దలాలు ఇస్తామని ఆయన



తెలిపారు. అనంతరం, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి మాదాసు ఆదాంను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జ రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపలి ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి నెల్లూరి లీలాప్రసాదు, పైనంపలి ్ల పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్,

నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్దానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, కుండా శ్రీనివాసరావు, పగిడికత్తుల రాంబాబు, బచ్చలకూరి శ్రీనివాసరావు, డేగల నర్సింహరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడిన బాటసారులు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:
ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఒక వ్యక్తిని అటుగా వెళ్తున్న కొందరు బాటసారులు గమనించి ప్రాణాలకు తెగించి సదరు వ్యక్తిని మానవీయతతో కాపాడి ప్రాణదాతలుగా నిల్చిన సంఘటన మంగళవారం కొత్తకొత్తూరు సమీపంలోని ఎన్ఎస్‌పి కాలువ వద్ద గల పవర్‌ప్లాంట్ నందు జరిగింది. ఇందుకు సంభందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సుర్దేపలి ్ల గ్రామంకు చెందిన మాదాసు నాగేశ్వరరావు అనే వ్యక్తి మంగళవారం కోదాడ నుంచి వస్తూ మార్గమధ్యలో గల కొత్తకొత్తూరు



గ్రామం వద్ద గల ఎన్ఎస్‌పి కాలువ ప్రక్కన బహిర్భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతూ కేకలు వేసాడని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. సాగర్ కాలువకు ఇరుప్రక్కల వెళ్తున్న బాటసారులు

వడ్లమూడి వెంకటేశ్వర్లు (సూర్య రిపోర్టర్), కుక్కల వీరబాబు, మంద కృష్ణ పాటు కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన మరి కొందరు వ్యక్తులు తాళ్ళ సాయంతో పవర్‌ప్లాంట్ లోని కాలువ లాకుల్లోకి వెళ్ళి మాదాసు నాగేశ్వరరావును రక్షించి ప్రాణాలు కాపాడారు. నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున ్న మాదాసు నాగేశ్వరరావు ప్రాణాలు కాపాడిన ప్రాణదాతలను పలువురు అభినందించారు.

# విద్యార్దులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## -ఎస్సై జి.స్రవంతి వెల్లడి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*
విద్యార్దులు ఇష్టపడి బాగా చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని నేలకొండపల్లి జి.స్రవంతి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్దులకు శ్రీబాలాజీ ఎస్టేట్స్, కనస్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో అందించిన పరీక్ష ప్యాడ్‌లను స్దానిక



ఎస్సై జి.స్రవంతి పంపిణీ చేసారు. అలాగే, విద్యార్దులు ఒత్తిడిని తగ్గించుకుని జ్ఞాపకశక్తిని పెంచుకోవటానికి అవసరమైన మెళుకువలను ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైనర్ ఎన్.వి.సూర్యప్రకాషరావు అవగాహన కల్పించి నేర్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, శ్రీబాలాజీ గ్రూప్ మార్కెటింగ్ డైరక్టర్ సోమనబోయిన సాయికిరణ్‌కుమార్, టీమ్ సభ్యులు జెర్రిపోతుల అంజనీ, సోమనబోయిన వెంకన్న, రేపాకుల సైదులు, సోమనబోయిన సాయినవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో అలజడి

## సీపీఐ కార్యకర్త ద్విచక్ర వాహనానికి నిప్పుపెట్టిన కార్యకర్తలు

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, శ్రేణులు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త*
ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి నలుగురు ఆకతాయి యువకులు రెచ్చిపోయారు. సీపీఐ కార్యకర్త ఏపూరి చిన్నగోపి ద్విచక్ర వాహనాన్ని పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. దీనిపై బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్న గోపి ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు నిలుపుదల చేశాడు. రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో గ్రామానికి చెందిన పొన్నెకంటి వంశీ, పొన్నెకంటి అనీష్, పొన్నెకంటి చక్రవర్తి, బచ్చులకూరి వంశీ అకారణంగా బండికి నిప్పుపెట్టారు. పెద్ద ఎత్తున మంటలు రావడంతో బయటికి వచ్చిన బాధితుడికి అక్కడే ఉన్న నలుగురు బెదిరింపులకు పాల్పడ్డారు. వాహనాన్నే కాదు నిన్ను, నీ కుంటుంబాన్ని కూడా తగలబెడతామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఇంట్లోంచి బయటికి వస్తే చంపుతామని బెదిరించడంతో ఇంట్లోనే ఉండిపోయాడు. కాగా సదరు యువకుడు చూస్తుండగానే దిచక్ర వాహనం పూర్తిస్థాయిలో దగ్ధం అయింది.

**ఘటనా స్థలం పరిశీలన..**

ఘటనా స్థలాన్ని ఖమ్మం జిల్లా సీపీఐ సహాయ కారదర్శి పోటు ప్రసాద్, శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఘటన జరిగిన విధానాన్ని అతని వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడాల్సిన అవసరం లేదని పార్టీ అండగా ఉం టుందని అతనికి భరోసానిచ్చారు. ద్విచక్ర వాహనా న్ని దగ్ధం చేసిన దుండగులపై చట్టపరం గాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యకర్తలు సంయవనం పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులుమెడకంటి చిన్న వెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమితి సభ్యులు వెంపటి వెంకట సురేందర్ రామిరెడ్డి రమేష్, మేళ్లచెరువు వీరబాబు, మెళ్లచెరువు సాయి, గురవయ్య పాల్గొన్నారు.

పోలీస్ పహారా..

ఎటువంటి ఘర్షణలూ చోటు చేసుకోకుండా ముందస్తుగా పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. తిరుమలాయపాలెం, ముదిగొండ ఎస్సైలు బందోబస్తును కల్పించారు.




# 9న కొండపల్లి దిగ్బంధనాన్ని జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*



తిరుమలాపురం గ్రామ గిరిజన రైతులు పొలాలకు వెళ్ళేందుకు ఉన్న దారిని కొంత మంది బడా రైతులు ఆక్రమించి దారి లేకుండా చేసారని తిరిగి దారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీన చేపట్టిన నేలకొండపలి ్ల దిగ్బందనాన్ని జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపలి ్ల లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం ఆపార్టీ నాయకుడు కనకబండి సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కర్నాటి భానుప్రసాదు మాట్లాడుతూ తిరుమలాపురం గ్రామ గిరిజన రైతులకు పొలాలకు వెళ్ళేందుకు దారికి సంభందించి అధికారులకు అనేక పర్యాయాలు విన్నవించుకున్నప్పటికి ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని ఆయన చెప్పారు. తిరుమలాపురం గ్రామ గిరిజనులు పొలాలకు వెళ్ళేందుకు దారిని సాధించేవరకు ఎంతటి పోరాటానికైనా తాము సిద్దమేనని చెప్పారు. ఈనెల 9వ తేదీన జరుగనున్న నేలకొండపలి ్ల దిగ్బందనాన్ని వ్యాపారులు, విద్యా సంస్దలు, ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహయ కార్యదర్శులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తియా శ్రీను, మండల నాయకులు కాశబోయిన అయోధ్య, రాయల మాధవరావు, మల్లెబోయిన ఉపేందర్, ఎస్‌కే.సలాం, మేకల పుల్లయ్య, చావా గణపతిరావు, భూక్య వెంకటేశ్వరరావు, పోలంపల్లి నారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూడేలి జాతర ఏర్పాట్లపై ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం



*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :*
ఖమ్మం రూరల్ మండలం తీర్దల గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి పురస్కరించుకుని కూడలి జాతర ఏర్పాట్లపై ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించిన పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ.... కూడేలి జాతరలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్క అధికారి తమ బాధ్యతగా ఈ జాతరను విజయవంతం చేసే విధంగా పనిచేయగలరని వీఐపీఎస్ కంటే ముందుగా భక్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఎక్కడ కూడా ఏ చిన్న ఇబ్బంది కలగకుండా చూడలన్నారు. అనంతరం కూడెలి జాతర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రూరల్ తహాశీల్దార్ సుమ, ఎంపీపీ ఉమా, వేణు, గోపాల్, ఏసీపీ బస్వవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపీడీవో గుప్తా

*కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం నెమలిపురిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా మంగళవారం సందర్శించారు.శిబిరం నిర్వహణ, గ్రామస్తుల హాజరు, కంటి అద్దాల పంపిణీ తదితర అంశాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ,కంటి వెలుగు శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా డాక్టర్ ఉస్మాన్, పంచాయితీ కార్యదర్శి కె.కోటేశ్వరరావు, వైద్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ, అసిస్టెంట్ ఐటిడిఏ నిధుల ద్వారా గిరిజన గ్రామాలలో ఇంజనీరింగ్ విభాగం ద్వారా నిర్మాణం చేపడుతున్న అన్ని రకాల పనులు తర్వితగతిన పూర్తిచేసి నిర్మాణం పూర్తయిన జిపిఎస్ స్కూల్స్, పిహెచ్సీలు, గిరిజన భవనాలు, సంబందిత అధికారులకు అప్పగించినప్పుడే పనులు పూర్తయినట్లు భావించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సంబంధిత డిఈ, ఏఈలకు సూచించారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధీనంలో పనిచేయుంచున్న డీఈ, ఏఈలతో గిరిజన గ్రామాలలో చేపడుతున్న ఇంజనీరింగ్ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చర్ల మండలంలోని నారాయణపురం, వైరా, సుదిమల్ల కొమరాం, లక్ష్మీనగర్ తండా రోడ్డు నిర్మాణాలకు సంబంధించి పనులు సంబంధిత ఏఈలు త్వరతిగతిన పనులు చేపట్టి రోడ్డు నిర్మాణం పూర్తి కావాలని, మొత్తం 78 రోడ్లు నిర్మాణం చేపట్టివలసి ఉన్నదని, ఫారెస్ట్‌కు సంబంధించి ఏమైనా అడ్డంకులు ఉంటే సంబంధిత ఎఫ్ఆర్ఓ, ఎఫ్‌డిఓ, తహసిల్దార్‌లతో సంప్రదించి వారి యొక్క సహకారం తీసుకుని క్లియరెన్స్ తీసుకుని పనులు పూర్తయ్యాలా చూడాలని, అలాగే తిరుమలాయపాలెంలో రెసిడెన్షియల్ పాఠశాల కాంపౌండ్ వాల్, వైరాలోని గిరిజన భవనం, ఖమ్మంలోని ఎస్ఓఈ పాఠశాలల్లో మరమ్మత్తులను చేపట్టి పనులు పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. కోయగూడెంలో సబ్ సెంటర్ నిర్మాణం చేపట్టి సంబంధిత వైద్యాధికారులకు అప్పగించాలని, గేట్ కారేపల్లిలో ఎల్‌టిఆర్ కేసుల్లో ఉన్న భూమిని ఆర్డిఓను సంప్రదించి పనులు ప్రారంభించాలని, గిరిజన గ్రామాల్లోని సబ్ సెంటర్లు, అంగన్వాడీ భవనాలు, మామిడిపల్లి, పెద్ద మెడిసిలేరు, కూర్నపల్లి గ్రామాలలో ఉన్న మరమ్మత్తులో ఉన్న అన్ని సబ్ సెంటర్స్ త్వరగా పూర్తి చేయాలని, అలాగే అశ్వరావుపేట మండలంలోని పివి టీజీకి సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్, పూసుకుంటలోని కమ్యూనిటీ హాల్ పనులు పూర్తయితే సంబంధిత గిరిజనులకు అప్పగించాలని, అలాగే కచనుపల్లి స్పోర్ట్స్ స్కూల్‌లో క్రీడలకు సంబంధించిన ట్రాక్, స్టేజి పనులు ఎంతవరకు పూర్తయ్యాయని సంబంధిత ఏఈని అడిగి తెలుసుకుని, చిన్నపాటి పనులు ఏమన్నా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలంలోని బీఈడీ కాలేజీలో ఫ్లోరింగు, పెయింటింగు, కరెంటు సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించి తొందర్లో పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లోని జిపిఎస్ పాఠశాలలకు వేసిన పెయింటింగ్ సరిగా వేయలేదని తన దృష్టికి వచ్చిందని, పాఠశాలలకు అవసరమైన మరమ్మతులతో పాటు పెయింటింగ్ కూడా చాలా అందంగా వేయింఆలని, అలాగే ప్రధానోపాధ్యాయుడి సహకారంతో ఆశ్రమ పాఠశాలలకు వచ్చే దారి బీటీ రోడ్లు ఉన్నచోట సిసి రోడ్లు వేయించాలని, అలాగే ప్రతి పాఠశాలలో బెల్ మౌత్, వాచ్మెక్‌కి ప్రత్యేక గది, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ, గేటు ఉన్న దగ్గర ఆర్చరీ నిర్మాణం చేపట్టాలని, దానిపై పాఠశాల పేరు రౌండ్ షేప్‌లో రాయించాలని అన్నారు. పాఠశాలలకు మైనర్ రిపేర్ కొరకు కొంత గ్రాంట్ సంబంధిత హెచ్ఎంలకు ఇవ్వడం జరిగిందని, పాఠశాలలో లైట్లు, ఫ్యాన్లు, కరెంటు, చిన్న చిన్న మరమత్తులు ఏమైనా ఉంటే హెచ్ఎంలు చూసుకుంటారని, టాయిలెట్ ఆర్ఓ ప్లాంట్, ప్లాట్ఫారం, పాంపులు, డ్రైనేజీలు, సెప్టిక్ ట్యాంకులు, సంబంధించిన పనులు ఇంజనీరింగ్ వారే మెజర్మెంట్ వేసి రిపేర్లు చేయాలని, ముఖ్యంగా అసిస్టెంట్ ఐటిడిఏ నిధులతో జిపిఎస్ పాఠశాలకు అందమైన పెయింటింగ్‌తోపాటు, ఫెన్సింగ్ బదులు కాంపౌడ్ హాల్ నిర్మాణానికి ఇప్పుడు చేపట్టే పాఠశాలలకు ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత డిఈ, ఏఈలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, పాల్వంచ డీఈ రాములు, ఏఈ శ్రీకాంత్, భద్రాచలం డీఈ హరీష్, టిఏ శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్ల నిర్మాణాలకు ఆర్అండ్‌బీ శాఖ ప్రతిపాదనలు నిర్మించాలి

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఆదివాసీ మారుమూల గిరిజన గ్రామాలకు, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టుటకు ఫారెస్ట్ వారి అడ్డంకి లేకుండా వారి యొక్క అనుమతులతో గిరిజన గ్రామాలకు బీటీ రోడ్లు వేయవలసి ఉన్నందున, దానికి సంబంధించిన ప్రతిపాదనలు ఆర్అండ్‌బి శాఖ వారు రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతం పోట్రూ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆర్అండ్‌బి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ మారుమూల గిరిజన గ్రామాలకు, బీటీ రోడ్ల నిర్మాణము గిరిజనులకు సౌకర్యంగా ఉండడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయుటకు పనులు చేపట్టవలసి ఉన్నదని, అందుకు చర్ల, దుమ్ముగూడెం, పినపాక, ఆళ్లపల్లి, గుండాల మండలంలోని 19 గ్రామాలకు గ్రామాలలో బీటీ రోడ్లు నిర్మించుటకు కావలసిన అటవీ అనుమతులు పొందుటకై కావలసిన ప్రొసీజర్‌ను ఆర్ అండ్ బి అధికారులు చేపట్టాలని ఆయన అన్నారు. అటవీ భూములకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఈ యొక్క రోడ్డు నిర్మాణాలు చేపట్టానలి, గిరిజన గ్రామాలలో ఫారెస్ట్ భూమి బదలాయింపుకి సంబంధించిన కొన్ని అంశాలను ఆర్అండ్‌బి అధికారులకు ప్రాజెక్ట్ అధికారి తగు సూచనలు ఇచ్చారు. భూ బదలాయింపు అంశాన్ని పరిగణలోకి తీసుకుని ఫారెస్ట్ భూములకు ఆటంకం కలగకుండా గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా పూర్తిస్థాయిలో సర్వే చేసి తనకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఆర్ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్అండ్‌బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరెల్లి పోదమా ...!!

**-ముత్యాలమ్మ జాతరలో పోతురాజును నిలబెట్టిన ఆలయ కమిటీ**

**-పూనకాలతో ఊగిన భక్తజనం**

**-జాతర రెండవ రోజు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం**







**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** కోరిన కోరికలు తీర్చే అమ్మగా ప్రసిద్ధి గాంచిన దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర రెండవ రోజు మంగళవారం భక్తజనం పోటెత్తారు. రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు నిర్వహించే శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈ నెల 6వ తారీఖున ప్రారంభమయ్యింది. 14వ తేదీ వరకు 9 రోజుల పాటు జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. మంగళవారం అమ్మవారికి చర్ల మండలం గోగుబాక గ్రామవాస్తవ్యులు సాగి వెంకటజగన్నాధరాజు, సౌధామని దంపతులు వారి కుమారుడు సిద్దార్ధరాజు మరియు కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీరతో అమ్మవారికి అలంకరణ, అభిషేకములు, పుష్పాలంకరణ, కుంకుమపూజ, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయం వద్దకు వెంకట జగన్నాధరాజు కుటుంబసభ్యులను డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో దేవాలయంలోకి తోడ్కొని వెళ్ళారు. అనంతరం ఆ కుటుంబం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా జాతర రెండవ రోజు ముత్యాలమ్మ గ్రామ దేవత 100 మంది అక్కచెల్లెళ్ళకు ఒక్కడే తమ్ముడైన పోతురాజును ఆలయ ధ్వజస్థంభం వద్ద డప్పువాయిద్యాలు, మేళతాళాలతో ఆహ్వానించి ధ్వజస్థంభం వద్ద నిలబెట్టారు. ఈ ఘట్టాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూనకాలతో ఊగుతూ నృత్యాలు చేశారు. మధ్యాహ్నం భక్తుల సౌకర్యార్ధం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 9 రోజుల పాటు దేవాలయంకు వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దేవాలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా బాలనాగమ్మ వెరైటీ బుర్రకథను ముత్యాలమ్మతల్లి కళావేదికపై నిర్వహించారు. వెరైటీ బుర్రకథ పలువురు ప్రేక్షకులను ఆకర్షించింది.

**-జోగి గుట్టలు, కూటి ఘటాలు గ్రామంలో పర్యటన**

శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర రెండవ రోజు నుండి దేవాలయం వద్ద నుండి ఉదయం జోగి బుట్టలు, సాయంత్రం కూటిఘటాలు గ్రామంలో తిరుగుతూ భక్తులు ఇచ్చిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తుంటారు. ఇది ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీగా గ్రామపెద్దలు చెపుతున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం ఉదయం, సాయంత్రం తమ ఇండ్ల వద్ద వండుకున్న అన్నాన్ని, బియ్యాన్ని, జోగిబుట్టలు, ఈ కూటి ఘటాలకు సమర్పిస్తుంటారు. వాటిని సేకరించి అమ్మవారి దేవాలయం వద్ద నైవేద్యానికి తీసుకువెళ్తారు. ఈ పద్దతి పూర్వం నుండి వస్తున్నట్లు గ్రామపెద్దలు చెప్తుంటారు.